# బతుకమ్మ వీడియోలకు ప్రోత్సాహకాలు

## కలెక్టర్ అభిలాష అభినవ్.

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 24 ,( ప్రజాజ్యోతి ).



జిల్లాలో జరుగుతున్న బతుకమ్మ సంబరాలను మరింత ఉత్సాహభరితంగా మార్చేందుకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించారు. బతుకమ్మ వేడుకల సందర్భంగా మహిళలు, బతుకమ్మ గ్రూపులు తీసిన వీడియోలను కలెక్టరేట్ కంట్రోల్ రూమ్‌కి పంపితే, అందులో ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి ప్రోత్సాహకాలు అందజేస్తామని కలెక్టర్ ప్రకటించారు. రెండు నిమిషాల లోపు నిడివి గల హై క్వాలిటీ వీడియోలను ఈ నెల 30లోగా పంపాలని సూచించారు. ఎంపికైన వీడియోలను జిల్లా అధికారిక సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో పోస్టు చేస్తామని తెలిపారు. ఆసక్తి గల వారు తమ వీడియోలను వాట్సాప్ నంబర్ 91005 77132 కి పంపాలని కోరారు.

వీడియో పంపేటప్పుడు వ్యక్తి పేరు లేదా బతుకమ్మ గ్రూప్, సంఘం పేరు, చిరునామా, మొబైల్ నంబర్ తప్పనిసరిగా ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు.





గురువారం 25 సెప్టెంబర్ 2025 పేజీలు : 12


# విచ్చలవిడిగా మద్యం బెల్టు షాపులు


### నియంత్రించ లేక పోతున్న పో లీసులు, ఎక్సైజ్ అధికారులు

### మద్యానికి బానిసవుతున్న యువత



ఇచ్చోడ, సెప్టెంబర్ 24, (ప్రజా జ్యోతి)

ఆదిలాబాద్ జిల్లా ఏజెన్సీ మం డల కేంద్రమైన ఇచ్చోడలో వి చ్చలవిడిగా బెల్టు షాపులు వె లుస్తున్నాయి. అడగడుగునా అక్రమంగా మద్యం విక్రయిస్తు న్నారు. ఏజెన్సీ మండల కేం ద్రంలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరగడం వల్ల యు వత పెడదారిన పడుతున్నా రు. ఎప్పుడు మద్యం వైపుచూ డని యువకులు పక్కనే ఉండ డంతో తాగుతూ ఊగుతున్నా రు. ఏజెన్సీలో పిసా చట్టం అమలులో ఉండడం వల్ల ఇచ్చోడ మండల కేంద్రంలో ఈసారి మద్యం షాపులను ప్రభుత్వం పెట్టలేకపోయింది అయితే పక్కనున్న గ్రామం సమీపంలో అడగామాకే గ్రామ పొలిమేరలో దాదాపు నాలుగు మద్యం షాపులు కు అనుమతి ఇచ్చింది అయితే ఏజెన్సీలో గిరిజన చట్టాలు అడ్డు రావడం వల్ల మద్యం షాపులను అను మతి ఇవ్వని ప్రభుత్వం బెల్టు షాపులను విచ్చలవిడిగా ప్రో త్సహిస్తుందని ఆరోపిస్తున్నా రు. ఏజెన్సీలో మద్యం షాపు లు లేకపోవడం వల్ల ఒకవైపు హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు ఈ అడగడుగున వెలిసిన బె ల్టు షాపులతో అనేక ఇబ్బందు లను ఎదుర్కొంటున్నారు. యువకులు మద్యం మత్తులో ఊగుతూ తేలి ఆడుతున్నారు. ఈ బెల్ట్ షాపుల వల్ల మహిళ లు రోడ్లపై నడవడానికి జంకు తున్నారు. బెల్ట్ షాపులను మూసివేయాలని ఎన్ని ఫిర్యా దులు పోయినా అటు పోలీసు లు గాని ఇటు ఎక్సైజ్ అ ధికా రులు గానీ ఏమాత్రం పట్టించు కోలేకపోవడం పట్ల పలు అను మానాలకు తావిస్తోంది. బడి లు, గుడిల ఏమీ చూడకుండా వ్యాపారస్తులు విచ్చల విడిగా బెల్ట్ షాపులను తెరిచి బహి రంగంగా విక్రయిస్తున్నారు. అం తేకాదు పక్కనే సిట్టింగులను సైతం నిర్వహిస్తున్నారు. ఇచ్చో డ మండల కేంద్రానికి దూరం లో ఉన్న మద్యం షాపుల నుం డి మద్యం కొనుగోలు చేసుకొని వీధులలో అక్రమ మద్యం దు కాణాలు తెరిచి బెల్టు షాపుల లో అధిక ధరలకు మద్యం విక్ర యిస్తున్నారు. ఒక వైపు ప్రభు త్వం ఎమ్మార్పీ ధరలకే విక్ర యించాలని ఎన్ని హెచ్చరికలు జారీ చేసినా వ్యాపారస్తులు మాత్రం అవి ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. అతి త క్కువ కాలంలో ఎక్కువ సంపా దించాలనే పట్టుదలతో అధిక ధరలకు విక్రయించడమే కా కుండా ఈ బెల్ట్ షాపుల గుండా కల్తీ మద్యం, నకిలీ మధ్యంను సైతం విచ్చలవిడిగావిక్రయిస్తూ సొమ్ము చేసుకుంటూ ప్రజల ను, ముఖ్యంగా యువత ను రోగాల బారిన పడగొడుతున్నా రు. ఈ బెల్ట్ షాపులలో లభిం చే మద్యం సేవిస్తూ రోగాలను కొని తెచ్చుకుంటున్నారు. జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ కొత్తగా వచ్చిన సమయంలో బెల్టు షాపులపై ఉక్కు పాదం మో పారు. కొన్ని రోజుల పాటు గ్రా మాలలో ఇచ్చోడ మండల కేం ద్రంలోని పలు వీధులలో ఈ బె ల్టు షాపులను మూసివేశారు. తిరిగి ఈ బెల్ట్ షాపులు మళ్ళీ తెరుచుకోవడం, మళ్లీ విచ్చల విడిగా మద్యం విక్రయాలు జర గడం వల్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దుర్గా న వరాత్రులు ఎంతో వైభవంగా సాగుతున్న సందర్భంలో వీధు లలో ఈ మద్యం బెల్టు షాపుల వల్ల భక్తులు అనేక ఇబ్బందుల కు గురి అవుతున్నారు. యు వత ఈ బెల్టు షాపులలో విచ్చ ల విడిగా మద్యం సేవిస్తూ దు ర్గా దేవి నవరాత్రుల కు విఘా తం కల్పిస్తూ, ఈ సందర్భంగా పూజల కో సం వెళ్ళే మహిళా భక్తులు అనేక పాట్లు పడాల్సి వస్తోంది. దుర్గా నవరాత్రుల సందర్భంగా కనీసం ఈ బెల్టు షాపులను మూసి వేయాలని స్థానికులు పలుమార్లు పోలీసు లను, ఎక్సైజ్ అధికారులను వే డుకున్నా వారు పెడచెవిన పె డుతున్నారనే ఆరోపణలు ఉ న్నాయి. ఏజెన్సీ మండల కేం ద్రమైన ఇచ్చోడలో బెల్ట్ షాపు లను పూర్తిగా మూసివేయాల ని పెడదారిన పడుతున్న యు వతను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.







### ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు

# పాటిస్తేనే ప్రమాదాలు నివారణ

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 24, (ప్రజా జ్యోతి)



ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నియమా లు పాటిస్తేనే రోడ్డు ప్రమాదాలు పూర్తిగా నివారించ గలుగు తా మని జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ స్పష్టం చేశారు.కలెక్టరేట్ స మా వేశ మందిరంలో బుధవారం సంబంధిత అధికారులతో రోడ్ సేఫ్టీ, ఎన్ సి ఓ ఆర్ డి మాదక ద్రవ్యాల నిషేధం పై సంబంధిత అధికారులతో సమీక్షా సమావే శం జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జి ల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ లు నిర్వహించారు.ఈ సమావేశం లో పోలీసు శాఖ, ఆర్టీఏ అధి కారులు, ఎక్సైజ్, ట్రాన్స్‌పోర్ట్, డిఐఈఓ, సంబంధిత అధికా రులు, తదితరులు పాల్గొన్నా రు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియ మా లను పాటించడమే రోడ్డు ప్ర మాదాల నివారణకు కీలకం. అని, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రా ణాంతకంగా మారవచ్చు అని పేర్కొన్నారు.డ్రైవింగ్ చేసే ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలి," అని తెలిపారు. ముఖ్యంగా విద్యాసంస్థల్లో రోడ్ సేఫ్టీ అవగాహన సెషన్లు హెల్మె ట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి విని యోగంపై ప్రచారం,అవగాహన కల్పించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టా లని ఆన్నారు. డ్రైవింగ్ చేసేట పుడు మద్యం తాగరాదు" అనే నినాదంతో ప్రచార ర్యాలీలు, ట్రాఫిక్ పోలీసులచే చెక్‌పోస్టు లు, డ్రంక్ %ండ% డ్రైవ్ టెస్టులు చే యాలనీ ఆన్నారు.ప్రతీ రోజు రోడ్ల పై జరిగే ప్రమాదాలు అనే క మంది అమూల్యమైన ప్రా ణాలను కోల్పోయే పరిస్థితి ఏ ర్పడుతుందని దీనికి ప్రధాన కారణాలు,అవగాహన లోపం, ట్రాఫిక్ నియమాల ఉల్లంఘన, అధిక వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్/సీట్‌బెల్ట్ వాడకపోవడం మొద లైనవనీ ఆన్నారు. ఈ సంద ర్భంగా జిల్లాలో 2023 నుండి 2025 వరకు (ఆగస్టు–2025 వరకు) జరిగిన రోడ్డు ప్రమాదా లు, వాహనాల వారీ రోడ్డు ప్రమాదాలు, రోడ్డు వారీ ప్రమా దాల పై పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ద్వారా వివరించారు. చిల్కూరి లక్ష్మీనగర్ (గణేష్ ఆలయం) నుండి మహాలక్ష్మి వాడ వరకు స్పీడ్ బ్రేకర్లు, తిరు మల పెట్రోల్ పంప్ వద్ద స్పీడ్ బ్రేకర్లు, కెసిబి గార్డెన్ క్రాస్ రోడ్ వద్ద స్పీడ్ బ్రేకర్లు, తదితర చో ట్ల ఏర్పాటు చేయాలని తెలిపా రు. జిల్లాలో ఎన్ సి ఓ ఆర్ డి కమిటీ సమావేశం %-% మాదకద్ర వ్యాల నిర్మూలనపై కఠిన చర్య లు తీసుకోవడం తప్పనిసరి అని అన్నారు. జిల్లాలో మాద కద్రవ్యాల వినియోగం , అక్రమ రవాణా నియంత్రణ కోసం వ్యవస్థ కింద జిల్లా స్థాయి ఎన్ సి ఓ ఆర్ డి కమిటీ సమావే శంలో మాదకద్రవ్యాల సమస్య ను సమూలంగా నిర్మూలించేం దుకు సంఘటిత కృషి, అవగా హన, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు అవసరం అని అన్నారు.విద్యా సంస్థలు, తల్లిదండ్రులు, పోలీ సులు, ప్రభుత్వ శాఖలు కలిసి పని చేయాలి," అని తెలిపారు. విద్యాసంస్థల్లో అవగాహన కా ర్యక్రమాలు నిర్వహించడం, హా ట్ స్పాట్ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి. ఎన్ సి ఆర్ డి సమావే శం ద్వారా, జిల్లాలో మాదకద్ర వ్యాల పై సమగ్ర వ్యూహంతో ముందుకెళ్లాలని, విద్యార్థుల్లో మార్పులకు అవగాహన కార్య క్రమాలు నిర్వహించాలని ఆ న్నారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ సంబురాలు

## పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా కలెక్టర్ ,సెప్టెంబర్ 24 ,( ప్రజాజ్యోతి ).



బుధవారం రాత్రి జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో పంచాయితీ శాఖ ఆధ్వర్యంలో నాల్గవరోజు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ బతుకమ్మ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బతుకమ్మలకు పూజలు చేశారు. పంచాయతీ అధికారులు, ఉద్యోగులతో కలిసి ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. బతుకమ్మ పాటలు పాడారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు బతుకమ్మ శు భాకాంక్షలు తెలియజేశారు. ప్రతిరోజు బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని తెలిపారు. అంతకుముందు పలువురు మహిళా ఉద్యోగులు వేసిన రంగవల్లులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్యాంపు కార్యాలయ మహిళా ఉద్యోగులు, సిబ్బందితో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ బతుకమ్మ వేడుకల్లో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, జెడ్పీ సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# వ్యభిచార ముఠా గుట్టు రట్టు
# పక్కా సమాచారంతో ఆకస్మిత దాడి

నిర్మల్ సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి)

నిర్మల్ జిల్లా కేంద్రంలో గత కొన్ని నెలలుగా ఇందిరా నగర్ ప్రాంతంలో ఒక ఇంటిని కేంద్రంగా చేసుకొని కొందరు మహిళలు కలిసి వ్యభిచార గృహాన్ని నడుపుతున్నారని నమ్మదగిన సమాచారం రావడంతో, జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల గారి ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు, సిబ్బంది పక్కా ప్రణాళికతో దాడి నిర్వహించారు. ఈ దాడిలో భాగంగా వ్యభిచారం నిర్వహిస్తున్న ఇంటిని చుట్టుముట్టి, లోపలికి వెళ్లి వెతికి వ్యభిచార గృహాన్ని నడిపిస్తున్న మహిళలను, ఒక బాధితురాలిని, అలాగే ఒక విటుడిని పట్టుకోవడం జరిగింది. ఇంకా ఇట్టి వ్యాపారం వెనుక ఉన్నారని వారి వివరాలు విచారణలో సేకరించటం జరుగును. ఒక మహిళా కొంత మంది మహిళలకు మయా మాటలు చెప్పి ఇట్టి వ్యభిచార రంగంలోకి డబ్బు ఆశ చూపి దింపుతుంది. ప్రతి రోజు కొంత మంది మహిళలను తీసుకుని వచ్చి వితులకు చర వాణి ద్వారా సమాచారం ఇచ్చి ఇట్టి వ్యాపారం నాడుపుతుంది. ఈమె మాయ మాటలతో ఎంతో మంది జీవితను నాశనం చేయటం జరిగినది. డబ్బులు సులబంగా సంపాదించవచ్చు అనే అత్యాస తో ఇట్టి చట్ట వ్యతిరేక పనులు చేయటం జరిగుతుంది. ఈ వ్యాపారం లో చాలామంది ఉన్నట్టు విచారణలో తేలింది.
నేర స్థలంలో పోలీసులు మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారందరినీ పోలీస్ అదుపులోకి తీసుకొని, పి టా చట్టం కింద కేసు నమోదు చేశారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల మాట్లాడుతూ%
% ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించేది లేదని,




చట్టం ముందు అందరూ సమానమేనని, ఎవరు చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని సూచించారు.
ి ఇలాంటి కార్యకలాపాల వలన సమాజంలో యువత దారి తప్పే ప్రమాదం ఉందని, కుటుంబాలు నాశనం కావచ్చని హెచ్చరించారు.
ి వ్యభిచార గృహాలు అనేవి కేవలం అనైతికతకే కాదని, మాదక ద్రవ్యాలు, మద్యం, నేరాలకు కేంద్రాలుగా మారే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, కాబట్టి పోలీసులు ఎల్లప్పుడూ కఠినంగా వ్యవహరిస్తారని తెలిపారు.
మహిళల గౌరవ రక్షణ, యువత భవిష్యత్తు పరిరక్షణ, సమాజ నైతిక విలువల పరిరక్షణ కోసం పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని స్పష్టం చేశారు.
ప్రజలు కూడా తమ పరిసరాలలో ఇలాంటి అనైతిక కార్యకలాపాలు గమనించిన వెంటనే 100 నంబర్‌కి లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.
"పోలీసులు %-% ప్రజలు కలిసి పనిచేస్తేనే ఇటువంటి చెడు అలవాట్లు, అసాంఘిక కార్యకలాపాలు నిర్మూలన చెందుతాయి" అని ఎస్పీ అన్నారు.
"సమాజ శ్రేయస్సు, ప్రజల భద్రత మా లక్ష్యం. అందుకే నిర్మల్ పోలీస్ ఎప్పుడూ ప్రజలకు అండగా ఉంటుంది" అని ఎస్పీ గారు స్పష్టం చేశారు.

**అరెస్ట్ చేసిన వారి వివరాలు :**
నాఫీస్ బేగం,శాంతి నగర్ ,బిల్కిస్ చాంద్,మహమ్మద్ఇర్షాద్ ,గాజులపేట,నిర్మల్
స్వాదీన పరచుకున్న వస్తువులు..
మొబైలు ఫోన్ లు
మద్యం సీసాలు
కొండోమ్ పాకెట్లు

## వైభవంగా దుర్గా నవరాత్రి ఉత్సవాలు

కడెం, సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి):



కడెం మండలం లింగాపూర్ లో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ఘణంగా జరుగుతున్నాయి. గ్రామం లోని దుర్గాదేవి 23 వ శరన్నవరాత్రి ఉత్సవాలలో భా గంగా ప్రగతి యూత్ ఆధ్వర్యం లో మూడవ రోజు అమ్మ వారు శాఖంబారి దేవి అవతారం లో దర్శనం ఇచ్చారు. గత ఐదు సంవత్సరాలనుండి దేవి నవ రాత్రులలో తొమ్మిది రోజులు నిత్యాన్నదానం నిర్వహిస్తున్నారు. కోరిన కోర్కెలు తీర్చే దేవి గా ఈ దుర్గాదేవిని ప్రతి రోజు చుట్టూ ప్రక్కన గ్రామాల గల భక్తులు దర్శించుకుంటారు. ఇట్టి నవరాత్రులలో ప్రగతి యత్ వారు నిర్వహించే ప్రతి కా ర్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాం

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు

**ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సహ కారంతోనే అభివృద్ధి**



సిరికొండ, సెప్టెంబర్ 24, (ప్రజా జ్యోతి)

బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సహకారంతో సిరికొండ గ్రామా నికి చెందిన కాల్వ కవిత, సుర కమలాబాయి. దొండే మహానం ద బాయి లకి మంజూరు అ యిన సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక సహాయం మంజూరు అయిం దని, ఈ మేరకు ఆర్థిక సహా యం చెక్కులు బుధవారం సిరికొండ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాల యం వద్ద బీఆర్ఎస్ పార్టీ నా యకులు లబ్దిదారులకు పంపి ణీ చేశారు. ఈ సందర్భంగా బీ ఆర్ఎస్ పార్టీ మండల నాయ కులు మాట్లాడుతూ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సహకారంతో సిరికొండ అభివృద్ధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నా యని అన్నారు. ఈ కార్యక్ర మంలో పార్టీ నాయకులు పెం టన్న, రంజాని, చందు, లతీఫ్, రాజు, విజయ్, రోహిదాస్, మ ల్లారెడ్డి, బియ్యాల మల్లేష్, న ర్సయ్య, డాక్టర్ మల్లేష్, గంగ న్న, గణేష్, భీమన్న,సాయన్న, నరేష్, అంజయ్య,నారాయణ, పార్టీ నాయకులు, ఎమ్మెల్యే అ నిల్ జాదవ్ అభిమానులు, త దితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థిని సన్మానించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 24, (ప్రజా జ్యోతి)



నెరడిగొండ మండలంలోని బొం దిడి గ్రామానికి చెందిన రాథోడ్ ప్రకాష్ కుమారుడు ఇటీవల వె లువడిన ఫలితాల్లో ఎంబిబి ఎస్ సీటు సాధించిన సందర్భం గా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాద వ్ సన్మానించారు.మారుమూ ల గిరిజన గ్రామం నుంచి ఎం బిబిఎస్ సీటు సాధించి నందు కు అభినందించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ బాగా చదివి డా క్టర్ గా పేదలకు సేవలందించా లని అన్నారు. ఈ కార్యక్రమం లో రాథోడ్ రమేష్, సుభాష్, దే వేందర్ రెడ్డి రాథోడ్ సురేందర్, డా. సంధ్యారాణి లు ఉన్నారు.

## అన్నపూర్ణ దేవి అలంకరణలో అమ్మవారు





సోన్, సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి)

సోన్ మండలం శాకేరా గ్రామం లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం లో దేవి నవరాత్రి ఉత్సవాలు వైభావంగా జరుగుతున్నాయి.ఉత్సవాల్లో మూడవ రోజు బుధవారం శ్రీ అన్న పూర్ణ దేవి అలంకారనణ లో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా యజ్ఞ కార్యక్రమం నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఆలయ అధ్యక్షులు ఆమెడ కిషన్ తెపిన వివరాల ప్రకారం, నవరాత్రి వేడుకల్లో భాగంగా ప్రతిరోజు ఆలయంలో వివిధ కార్యాక్రమాలు చేపడుతున్నారు.

## భవిష్యత్తులో వరదలు రాకుండా పటిష్ట చర్యలు

**కలెక్టర్ అభిలాష అభినవ్.**



నిర్మల్ జిల్లా ప్రతినిది ,సెప్టెంబర్ 24 ,( ప్రజాజ్యోతి ).

నిర్మల్ పట్టణంలో భవిష్యత్తులో వరదలు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.
బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో లేక్ ప్రొటెక్షన్ పై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇటీవల భారీ వర్షాల కారణంగా పలు కాలనీల్లో వరదలు సంభవించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న విషయాన్ని ప్రస్తావించారు. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. వరదల నియంత్రణలో సర్వే, రెవెన్యూ, మున్సిపల్, నీటిపారుదల శాఖలు సంయుక్తంగా సమన్వయంతో ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పట్టణంలో వరదలు సంభవించడానికి గల ప్రధాన కారణాలను గుర్తించి, వాటి నివారణకు శాశ్వత పరిష్కారాలు చూపాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ క్రమంలో పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు, కాల్వలు, చెరువులు, నదీ వాగుల ప్రవాహ మార్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే అవసరమైతే మాస్టర్ ప్లాన్ ఆధారంగా సవరణలు చేసి, శాశ్వత రీతిలో వరద నియంత్రణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఏడి సర్వే మరియు ల్యాండ్ రికార్డ్స్ ఆర్. సుదర్శన్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసిల్దార్లు రాజు, సంతోష్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



నిర్మల్, సెప్టెంబర్ 24,(ప్రజాజ్యోతి)

నిర్మల్ కేంద్రంలో ఈరోజు పట్టణ అభివృద్ధికి భారీగా 57 కోట్ల రూపాయల నిధులు మంజూరుకు కృషి చేసిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి చిత్రపటానికి బీజేపీ పట్టణ నాయకులు ప్రియదర్శిని నగర్ లో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రియదర్శిని నగర్ లోని ఎన్ టీ ఆర్ మార్గ్ లో ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పాలకులు పట్టణ సుందరీకరణ పేరిట నిధులను పక్కదారి పట్టించి ధనార్జన చేసుకున్నారని అన్నారు. ఫుట్ పాత్ ల నిర్మాణం పేరిట నిధులను దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. నిర్మల్ పట్టణంలో రోడ్లు డ్రైనేజ్ ల నిర్మాణానికి గతంలో ఎన్నడు లేని విధంగా 57 కోట్ల నిధుల మంజూరుకు ఎమ్మెల్యే కృషి చేయడం హర్షణీయం అన్నారు. ఇందులో సీసీ రోడ్లు, డ్రైనేజ్ ల నిర్మాణానికి 15 కోట్లు, కేంద్ర ప్రభుత్వ స్వచ్ భారత్ మిషన్ పథకం ద్వారా 42 కోట్లతో ఎస్ టీ పి ప్లాంట్ ల ఏర్పాటుకు నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, జిల్లా
బి జె వై ఎమ్ అధ్యక్షులు ఒడిసెల అర్జున్, ప్రియదర్శిని నగర్ వార్డ్ నాయకులు గంజి రాజు, సీనియర్ నాయకులు ఆడెపు సుధాకర్,యువ నాయకులు జుట్టు దినేష్, శ్రీరామోజు నరేష్, కొండాజి శ్రావణ్, ఒడ్నాల రాజు, కన్నా తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపరిశీలన




ఖానాపూర్ రూరల్ సెప్టెంబర్( 24 ప్రజా జ్యోతి )

ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను జిల్లా ప్లానింగ్ అధికారి మండల ప్రత్యేక అధికారి జీవరత్నం బుధవారం సందర్శించారు త్వరితగతిన ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని లబ్ధిదారులను ఆదేశించారు ఈ మేరకు మేస్త్రీలను పిలిపించి నాణ్యమైన నిర్మాణాలు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి చిక్యాల రత్నాకర్ రావు జిపి కార్యదర్శి కల్పన తదితరులు పాల్గొన్నారు

## శ్రీ అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చిన దుర్గాదేవి

సోన్,సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి)



సోన్ మండల కేంద్రం లో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు బుధవారం రోజున శ్రీ దుర్గాదేవి శ్రీ అన్నపూర్ణ దేవీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అన్ని దానాల్లో కల్లా అన్నదానం మహా గొప్పదని తెలిపే సందర్భంలో దుర్గాదేవి అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని ప్రత్యేకంగా కూరగాయలతో అలంకరించారు . దుర్గా దేవిని శాకంబరీ దేవి రూపంలో చూసి భక్తులు పరవశించిపోయారు. ఇది ఇలా ఉండగా ఉదయం, సాయంత్రం కుంకుమ పూజ నిర్వహించారు. ప్రతి రోజు రోజువారీ కుంకుమ పూజా కార్యక్రమాలతో పాటు ప్రతిరోజు ప్రత్యేకమైన అవతారాల్లో శ్రీ దుర్గాదేవి భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు నిర్వాహకులు, పూజారి తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## స్వస్త్ నారీ ససక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం సద్వినియోగం చేసుకోండి

**వైద్యులు చౌహన్ ధర్మ.నాయక్.**

నార్నూర్ (ప్రజా జ్యోతి)



ఆరోగ్య కేంద్రం నార్నూర్ లో స్వ: స్వస్త్ నారీ ససక్తి పరివా ర్ అభియాన్ కార్యక్రమాన్ని సద్ వినయోగ%శీ% చేసుకోండి ఆరోగ్య కేంద్రం నార్నూర్ లో స్వస్త్ నారీ ససక్తి పరివా ర్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు
ఈ కార్య క్రమంలో జరన్ ఫిజీసన్ వైద్యులు సాయినాథ్ పురుషుడు మహిళలు అందరికి పరీక్షించి మధుమేహం, అధిక రక్తపోటు, క్యాన్సర్ క్షయవ్యాధి, మానసిక ఆరోగ్యం, ఎరీక్షలు, హిమోగ్లోబిన్ పరీక్ష, సికిల్ సెల్, రక్తహీనత స్కీనింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు జితేంద్ర రెడ్డి, లక్ష్మి సుశీల,సూపర్వైజర్, చౌహన్ చరణ్ దాస్, ఫార్మసి స్ట విలాస్, లాప్ టెక్నీషియన్ రవీందర్, స్టాఫ్ నర్స్ కవిత, సురేఖ, మరియు వైద్య సిబ్బంది లు ఆశ కార్యకర్తలు సుగుణ, లక్ష్మి పాల్గొన్నారు

## ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారు ల దాడి

**4 వందల దేశీ దారు స్వాధీనం**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 24, (ప్రజా జ్యోతి)



డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొ హిబిషన్ అండ్ ఎక్సైజ్ అది లాబాద్ డివిజన్ అధికారి కే. రఘురాం ఆదేశానుసారం దస రా పండుగ సందర్భంగా నిర్వ హించిన స్పెషల్ డ్రైవ్ లో భా గంగా స్టేట్ టాస్క్ ఫోర్స్, హైద రాబాద్ ఎన్ఫోర్స్మెంట్, అదిలా బాద్ ప్రొహిబిషన్ ఎక్సైంజ్ స్టేషన్ ఆదిలాబాద్ వారు సం యుక్తంగా ఉదయం పెండల వాడ గ్రామ శివారులోని పెన్ గంగా నది ఒడ్డున నిర్వహించి న దాడులలో సుమారు 30 వే ల విలువగల 180 ఎం.ఎల్ పరిణామంతో కలిగిన 304 దేశిదారు సీసాలు, 90 ఎంఎల్ పరిణామం కలిగిన 100 దేశీ ధారు సీసాలు స్వాధీనం చేసు కు న్నారు, పెండల్ వాడ గ్రా మానికి చెందిన లాండ్గే రమేష్, తాప్రే వినోద్, పద్రె గజానంద్ లు పక్కనే ఉన్న మహారాష్ట్ర నుండి అనుమతి లేని అక్రమ దేశి దారి మద్యం ను నెత్తిమీద పెట్టుకుని ఆదిలాబాద్ జిల్లా కు మోసుకు వస్తుండగా పట్టు బ డి నట్లు ఆదిలాబాద్ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సర్కిల్ ఇ న్స్పెక్టర్ రేండ్ల విజేందర్ ఒక ప్ర కటనలో తెలిపారు. ముగ్గురు పై కేసు నమోదు చేసి నట్లు తెలిపారు.ఎవరైనా దేశీదారు రవాణా చేసినా, క్రయ విక్రయా లు జరిపితే కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని స ర్కిల్ ఇన్స్పెక్టర్ రేండ్ల విజేందర్ తెలిపారు.

## జిల్లా కలెక్టర్ రాజర్షి షాను కలిసిన కాంగ్రెస్ పార్టీ నేతలు




ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 24, (ప్రజా జ్యోతి)

అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా మర్యాద పూర్వకంగా క లిసి రానున్న స్థానిక సంస్థల ఎ న్నికల గురించి చర్చించారు.ఈ మధ్యనే తిరిగి తమ సొంతగూటికి చేరుకున్న కాంగ్రెస్ నేతలు మాజీ డిసిసి అధ్యక్షుడు సాజి ద్ ఖాన్, మాజీ టీపీసిసి జనర ల్ సెక్రటరీ గండ్రత్ సుజాత ఆశ న్న, మాజీ మార్కెట్ చైర్మన్ అ ల్లూరి సంజీవరెడ్డి, తో పాటు ఓబీసీ జిల్లా చైర్మెన్ (కౌన్సిలర్) అంబ కంటి అశోక్ కుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు వెం కటి, రాజేశ్వర్, వినోద్, కాంగ్రె స్ నాయకులు పాల్గొన్నారు.

## రూ. 5 లక్షల ఎల్ ఓ సి పత్రా న్ని అందించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్





ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 24, (ప్రజా జ్యోతి)

గుడిహత్నూర్ మండలంలోని గర్కంన్ పేట గ్రామానికి చెంది న పెందుర్ శ్రీదేవి గత కొంత కా లంగా అనారోగ్యంతో బాధప డుతూ హైదరాబాద్ లోని నిమ్స్ లో చికిత్స పొందుతు న్నారు. అయితే ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందు లతో సతమత మవుతున్నా రు. అయితే కుటుంబ సభ్యులు బోథ్ ఎమ్మె ల్యే అనిల్ జాదవ్ ను కలిశా రు. వెంటనే స్పందించిన ఎమ్మె ల్యే అనిల్ జాదవ్ బాదిత కు టుంబ సభ్యులకు రూ 5,00, 000/- ఐదు లక్షల విలువైన ఎ ల్ఓసి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే అని ల్ జాదవ్ మాట్లాడుతూ పేద మధ్య తరగతి ప్రజలకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి కుటుంబ భారం తగ్గుతుం దని తెలిపారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యేకి వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞత లు తెలిపారు. ఈ కార్యక్రమం లో పెందూర్ లక్ష్మణ్ రావు, మాజీ సర్పంచ్ పర్చకి భీంరా వు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుడిమేత జంగు, కుర్మ లస్మన్న, పంద్రం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణగా దర్శనమిచ్చిన దుర్గమ్మ

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 24 ( ప్రజాజ్యోతి ).



నిర్మల్ జిల్లా కేంద్రంలోని భాగుల వాడ కాలనీలో వెలిసిన దుర్గమ్మ బుధవారం రోజున అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. దుర్గ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం మొదటి రోజున బాలత్రిపుర సుందరీదేవిగా కొలువైన దుర్గాదేవి రెండవరోజు గాయత్రీ అమ్మవారిగా మూడవరోజైన బుధవారం అన్నపూర్ణ దేవిగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని విశేషమైన కూరగాయలతో శాఖాంబరీ దేవిగా అలంకరించారు. ఉదయం అమ్మవారికి పంచామృతాలచే అభిషేకం ,అలంకరణ, అష్టోత్తర పూజ ,నివేదన , హారతి ,మంత్రపుష్పం ,భక్తులకు ఆశీర్వచనం అందచేశారు.సాయంత్రం ఆరాధనలో కాలనీవాసులు పాడిన మంగళహారతి పాటలతో కాలనీమొత్తం మారుమోగింది.ఈ హారతులలో వయస్సుతో సంబందం లేకుండ చిన్నారి ఎస్ .పి లాస్య దుర్గామ్మ మాలధారణ చేసుకొని అమ్మవారికి హారతి సమర్పించటం చూపరులకు ఆశ్చర్యం కల్గించింది. అనంతరం అర్చకులు ఇందూర్తి ఆచార్య కళ్యాణ్ భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు.

## ఇంద్రవెల్లిలో గర్జించిన ఆదివా సీలు

**ఇక తాడో పేడో తేల్చుకునుడే**

**లంబాడీలను తక్షణమే ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి**

**తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ అరుణ్ కుమార్**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 24, (ప్రజా జ్యోతి)




ఆదివాసి గిరిజనులు మరో సా రి గర్జించారు. వలస లంబాడీ లను ఎస్టీ జాబితా నుంచి తొల గించాల్సిందేనని డిమాండ్ చే శారు. అక్రమంగా ఎస్టీ జాబితా లో కొనసాగుతూ ఆదివాసి గిరి జనులకు దక్కాల్సిన ఫలాల న్నీ నొక్కేస్తున్న లంబాడీలను తక్షణమే ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని, అందుకు ప్రభు త్వానితో లంబాడీలతో తాడో పేడో తేల్చుకునుడే నని, వారి ని తొలగించే వరకు ఈ పోరా టం ఆగేది లేదని ఆదివాసి హ క్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ అరుణ్ కుమార్ స్పష్టం చేశా రు. బుదవారం ఆదివాసి గిరి జనుల పోరాట గడ్డ ఆదిలాబా ద్ జిల్లా ఇంద్రవెల్లి మండల కేంద్రంలో తుడుందేబ్బ, ఆదివా సి సంఘాల ఆధ్వర్యంలో బారి ర్యాలీ, బహిరంగ సభ నిర్వ హించారు. ఈ సభకు ఉమ్మడి జిల్లాలోని నలుమూలల నుం చి పెద్ద ఎత్తున ఆదివాసి గిరిజ నులు తరలివచ్చారు.ఈ సభ లో ముక్య అతిథిగా హాజరు అ యిన తుడుందెబ్బ రాష్ట్ర అ ధ్యక్షులు డా.అరుణ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ లం బాడీలు ఎస్టీలు కాదు అనే ఉద్యమం ఇంకా ఎంత కాలం కొ నసాగిద్దామని, 50 ఏళ్లుగా అన్యాయం జరుగుతున్నా పో రాటం పలితం వచ్చేలా చేయ డం లేదని అన్నారు. అందుకే ఈ దఫా తాడో పేడో తేల్చు కుందాం అని అన్నారు. ప్రజలు ఉద్యమంతో పాటు పలితం వై పు కూడా ఆలోచన చేయాల ని, ఈ సారి రాజకీయాలకు ఉ ద్యమాన్ని తాకట్టు పెడితే తరి మి కొట్టాలని పిలుపునిచ్చారు. ఉద్యమం శాంతియుత మార్గం లో నడపాలని, హింసాత్మక సంఘటనల వైపు పోవద్దని, హింస వలన మన లక్ష్యందెబ్బ తింటుందని అన్నారు. ఈ ద ఫా శాంతి యుతంగా పోరాటం నిర్మాణం చేయాలని పిలుని చ్చారు. ఆర్టికల్ 342 లో లం బాడీలు లేరని, అక్రమ మార్గం లో వచ్చిన లంబాడీలు ను మూట కట్టి సాగనంపే కార్యక్ర మం నడుస్తుందని అన్నారు. ఆదివాసీలు ఈ పోరాటం తోనే తాడో పేడో తేల్చుకోవాలి అని సూచించారు.ఆదివాసి ఎమ్మె ల్యేలు, ఎంపీ లు పార్టీ లకు అ తీతంగా ఉద్యమం కి మోరల్ సపోర్ట్ గా ఉండాలని కోరారు. అందరం కలిస్తేనే విజయం సా ధిస్తాం అని అన్నారు. పోరాటం ఆపేది లేదని, ఆసిఫాబాద్ నుండి అశ్వరావు పేట వరకు ఉద్యమాల విస్తరణ శాంతి యుత మార్గంలో చేయాలి అ న్నారు.

## గ్రామీణ ప్రాంతాలలోని నిరు పే దలు, పేద మహిళ సంఘాలకు సెర్ప్ పథకాలు అందేలా చర్య లు

**సీసీ లు, వివో ఎల్, గ్రామ సం ఘాల ఓబీలు సహకార సమిష్టి కృషి చేయాలి**

**డిఆర్డిఏ, డిపిఎం లు కె జ్ఞాను ఎల్ సుగంధ. జాడి మల్లేష్.**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 24, (ప్రజా జ్యోతి)




గ్రామీణ ప్రాంతాల నిరుపేదలు, పేద మహిళా సంఘాలకు సెర్ప్ అమలు చేస్తున్న పథకాలు అం దేలా చూడవలసిన బాధ్యత సీసీలు, వివోఏలు గ్రామ సం ఘాల ఓబిల పై ఉందని డిపి ఎం లు కే జ్ఞాను సుగంధ మల్లే ష్ అన్నారు. ఉట్నూర్ మండ లంలోని షాంపూర్ లోని మహి ళా శక్తి మండల సమాఖ్య స మావేశానికి హాజరైన డీపీఎం లు కే.జ్ఞాను, సుగంధ, మల్లేష్, మాట్లా డుతూ తెలంగాణ ఓపె న్ స్కూల్ సొసైటీ 14,15 సంవ త్సరాలు వయసు కలిగిన బా లురు, బాలికలు చదువు మ ధ్యలో మానేసిన వాళ్ళు డ్రాప్ అవుట్ అయిన వాళ్ళు ఇంట ర్నెట్ చదువుతూ మానేసిన వాళ్ళు అర్హులైన వారిని గుర్తిం చి టాస్ ద్వారా వారికి ఫీజు కట్టించి పక్షరాయించాలని అ న్నారు. సెర్ఫ్ లక్ష్యం మేరకు ప్రతి గ్రామ సంఘంలో వయవృ ద్ధుల వికలాంగుల కిషోర్ బాలి కల చేయలేని వాళ్లతో కొత్త సం ఘాలు ఏర్పాటు చేయాలని, లక్ష్యం నరికే ఉన్న పాత ఎంట ర్ప్రైజ్ కొత్త ఇంట ర్ప్రిల్ గుర్తిం చి వెంటనే గ్రౌండింగ్ చేయాలని అన్నారు. పామ్ నాన్ ఫామ్ లో అమలు చేస్తున్న యాక్టివిటీ స్ ని ఆరులైన వారికి అందిం చాలని అన్నారు. బ్యాంకు లిం కేజీ లో ఈ నెల వరకు ఉన్న రు ణాల లక్ష్యాలను భౌతికంగా డబ్బు పరంగా పూర్తి చేయాల ని అన్నారు. బ్యాంకులో పేరు కుపోయిన మొండి బకాయి లను సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి వస్సులు చేయా లని మండల సమైక్య నుంచి ఇచ్చిన సిఐఎఫ్ ఎస్ వి ఈ పి ఈ గ్రేట్ సిఐఎఫ్ ప్రతి నెల డి మాండ్ కలెక్షన్ బ్యాలెన్స్ ప్రకా రం మండల సమాఖ్య కు రా వాలని అన్నారు. క్షేత్రస్థాయిలో చిన్న సంఘాలు బలోపేతంగా ఉంటేనే గ్రామ సంఘాలు మం డల సమాఖ్యలు బలో పేతం అవుతాయని అన్నారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే వివో ఏలు సీసీలు ఇష్టపడి కష్టపడి పని చేస్తే మండల సమాఖ్యలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతాయని అన్నారు. క్షేత్రస్థాయిలో పనులు సక్రమంగా జరగడానికి ప్రతి గ్రామ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు కోశాధికారులు క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందికి తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. సమావేశంలో మండల సమాఖ్య ఏపిఎం రాథోడ్ రామారావు మండల సమాఖ్య ఓబీలు కార్యనిర్వహక సభ్యులు సీసీలు లక్ష్మణ్ నాందేవ్ రాజేశ్వర్ సత్యశిల. సూర్యకాంత ఎమ్మెస్ అకౌంటెంట్ రాథోడ్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి పిచ్చి మొక్కలతో నిరుపయోగంగా మారిన సింగరేణి పార్క్

నిర్వహణపై సింగరేణి అధికారుల నిర్లక్ష్యం

తాండూర్ సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి



సింగరేణి బెల్లంపల్లి ఏరియా పరిధిలోని మాదారం టౌన్షిప్ లోగల పిల్లల పార్కు అధికారుల నిరాదరణకు గురవుతోంది . పట్టించుకోవాల్సిన సింగరేణి అధికారులు అలసత్వం ప్రదర్శిస్తుండడంతో గడ్డి, పిచ్చి మొక్కలు పెరిగి అధికారుల నిర్లక్ష్యపు పనితీరుకు అద్దం పడుతోంది . గతంలో పార్కు నిర్వహణకు సిబ్బందిని కేటాయించి అధికారులు ఇటీవల కాలంలో సిబ్బందిని నియమించక పర్యవేక్షణ లేకపోవడంతో పార్కు నిరుపయోగంగా మారింది . సెలవుల్లో పిల్లలు ఆటవిడుపుకై పార్కుకు వెళ్దామంటే వెళ్లలేని దుస్థితి నెలకొంది. స్థానిక నాయకులు ఇటీవల అధికారులకు ఫిర్యాదు చేయడంతో నామమాత్రపు పనులు చేపట్టిన అధికారులు ఒక్కరోజు చేసి వదిలేసారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పార్క్ నిర్వహణను చేపట్టి చిన్నారులకు ఆటవిడుపు అందేలా , ఆట వస్తువులు అందుబాటులోకి తెచ్చేలా చూడాలని కార్మిక కుటుంబాలు కోరుతున్నాయి.

## ఓట్ చోరీ పై సంతకాల సేకరణ

**ప్రారంభించిన టీపీసీసీ ఉపా ధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క**



ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 24, (ప్రజా జ్యోతి)

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమి టీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఓటు చోరీ పై సంతకాల సేకర ణ కార్యక్రమంను బుధవారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండల కేంద్రంలో టీపీసీసీ ఉ పాధ్యక్షురాలు ఆత్రం సుగు ణ క్క ప్రారంభించారు. ఈ సంద ర్భంగా సుగుణ క్క మాట్లాడు తూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైన దని, కానీ ఇటీవల కాలంలో ఓటరు జాబితాలలో నిర్లక్ష్యం, తప్పులు, ఉద్దేశపూర్వకంగా తొలగింపులు పెరుగుతున్నా యని అన్నారు. ఇది ప్రజాస్వా మ్యంపై దాడి తప్ప మరేమీ కాదని ఆరోపించారు. ఓటరు జాబితా లోపాలను సరిచేయక పోతే లక్షలాది మంది ఓటు హ క్కు కోల్పోతారని, ఈ పరిస్థితి ని నిరోధించేందుకు, ఎన్నికల సంఘం తక్షణమే చర్యలు తీ సుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి పౌరుడు ఈ వోట్ చోరీ పై జరుగుతున్న సంతకాల సేకర ణ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని, ఓటు దోపిడీని అడ్డు కోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కేంద్రంలో అ ధికారంలో ఉన్న బీజేపీ నిజా యితీగా, ప్రజల మద్దతుతో అ ధికారంలోకి రాలేదని స్పష్టం చే శారు. ఓట్లను దొంగిలించి, వ్య వస్థలను శాసించి అధికారం లోకి వచ్చిందని ఆరోపించారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం




ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 24, (ప్రజా జ్యోతి)

కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అ సెంబ్లీ ఇంచార్జి శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చే రిన దూదేకుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులతో పాటు కార్యవర్గ సభ్యులందరితో కలి సి సీఎం రేవంత్ రెడ్డితో పాటు మహేష్ కుమార్ గౌడ్ జిల్లా ఇం చార్జి మంత్రి జూపల్లి కృష్ణారా వు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం దూ దేకుల సామాజిక వర్గానికి లక్ష రూపాయల వడ్డీ లేని రుణం తో పాటు స్కూటీ ఇస్తామని ప్ర కటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం చేసినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో దూదేకుల సంఘం జి ల్లా అధ్యక్షులు షేక్ ఇస్మాయి ల్, ప్రధాన కార్యదర్శి షేక్ రఫీ క్, కోశాధికారి షేక్ చాంద్ పా షా, సలహాదారు మహ్మద్ షరీ ఫ్, వైస్ ప్రెసిడెంట్ షేక్ ఖాదీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గిమ్మ సంతోష్ రావు, మునిగిల విఠ ల్, భూపెల్లి శ్రీధర్, సుధాకర్ గౌడ్, అల్చెట్టి నాగన్న, కొండ గంగాధర్, రఫీక్, దేవిదాస్, శ్రా వణ్ నాయక్, సాహెబ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ పట్టణ బీఆర్ఎస్ కు బిగ్ షాక్

**పార్టీకి గుడ్ బై చెప్పిన మూడు వార్డుల అధ్యక్షులు**

**కంది శ్రీనివాస రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక**



ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబర్ 24, (ప్రజా జ్యోతి)

ఆదిలాబాద్ పట్టణంలో బీ ఆర్ ఎస్ కు పెద్ద షాక్ తగిలింది. పట్టణంలోని మూడు వార్డుల కు చెందిన బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ గూటికి చేరారు. బుధవారం కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాల యంలో18 ,19 వార్డుల బీ ఆర్ ఎస్ అధ్యక్షులు లంక కార్తీక్, ఎండి మథీన్ లతో పాటు 15వ వార్డు బీఆర్ఎస్ మహిళా వి భాగం అధ్యక్షురాలు బబిత కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరి తో పాటు దూదేకుల సంఘం జిల్లా అధ్య క్షులు షేక్ ఇస్మా యిల్, ప్రధాన కార్యదర్శి షేక్ రఫీక్, కోశాధికారి షేక్ చాంద్ పాషా, సలహాదారు మహ్మద్ షరీఫ్, వైస్ ప్రెసిడెంట్ షేక్ ఖా దీర్ తో పాటు కార్యవర్గ సభ్యు లు, పట్టణంలోని రణదివేనగ ర్, గాంధీనగర్ కు చెందిన పలు వురు కంది శ్రీనివాస రెడ్డి సమ క్షంలో పార్టీలో చేరారు. వారం దరికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగ తించా రు. ఈ సందర్భంగా కంది శ్రీని వాస రెడ్డి మాట్లాడుతూ కాంగ్రె స్ పార్టీలో చేరిన వారందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటా నని అన్నారు. పార్టీకి ఒక రక్ష ణ కవచంలా తాను పనిచేస్తాన న్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతా లు నచ్చి ఎవరు వచ్చినా పార్టీ లోకి ఘన స్వాగతం పలుకు తామన్నారు. బీఆర్ఎస్ వార్డ్ ప్రెసిడెంట్ ల చేరికతో ఆయా వార్డుల్లో పార్టీ మరింత బలో పే తమవుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, రూ 5 వందలకే గ్యాస్ సిలిండర్, మ హిళలకు ఉచిత బస్సు ప్రయా ణం, 250 యూనిట్ల వరకు ఉ చిత విద్యుత్ లాంటి మంచి ప థకాలు ప్రజల దరికి చేరుతూ మిగతా పార్టీలకు ఆదర్శంగా నిలిచాయన్నారు. ప్రభుత్వ సం క్షేమ పథకాలకు ఆకర్షితులై ఇ తర పార్టీల నుండి కాంగ్రెస్ వై పు మొగ్గుచూపుతున్నారు. స్థా నిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అంతా కలిసి పని చే స్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయ కులు గెమ్మ సంతోష్ రావు,ము నిగిల విఠల్, భూపెల్లి శ్రీధర్, సుధాకర్ గౌడ్, అల్చెట్టి నాగ న్న, కొండ గంగాధర్, రఫీక్, దే విదాస్,శ్రవణ్ నాయక్, చాంద్ షావ్,చిత్రు, సలీం,మహేందర్, సాహెబ్ రావు, తదితరులు పా ల్గొన్నారు.

# జిల్లాలో పత్తి కొనుగోళ్లకు సమాయాత్తం





**పత్తి కొనుగోళ్లకు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్న అధికారులు**
**రైతులకు అందుబాటులో "కపాస్ కిసాన్" మొబైల్ యాప్**
**సంబంధిత అధికారులతో జి ల్లా కలెక్టర్, ఎస్పీ ల ప్రత్యేక స మావేశం**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 24, (ప్రజా జ్యోతి)

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పత్తి కొనుగోళ్లకు సమాయత్త మవుతున్నారు. అందుకు అధి కారులు సర్వం సిద్ధం చేస్తున్నా రు. పత్తి కొనుగొల్లలో రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా అధికారులు కట్టుది ట్టమైన ఏర్పాటు చేస్తున్నారు.
పత్తి రైతు 2025–26 పంట సం వత్సరంలో ఎంఎస్ పి కింద సి సిఐ కి కపాస్ (పత్తి) విక్రయిం చడానికి "కపాస్ కిసాన్" అనే మొబైల్ యాప్ డౌన్లోడ్ తీసుకు వచ్చారు.గూగుల్ ప్లే స్టోర్ లే దా ఆపిల్ ఐవోఎస్ స్టోర్, పత్తి కొనుగోలు కార్యాచరణ ప్రణా ళిక పై జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, సంబంధిత అధికారులతో బు దవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లా డుతూ 225.26 క సంబంధిం చిన పత్తి కొనుగోలు కార్యాచ రణ ప్రక్రియ సజావుగా నిర్వ హించేందుకు అన్ని ఏర్పాట్లు చేయుటకు కార్యాచరణ ప్రణా ళిక పకడ్బందీగా నిర్వహించా లని జిల్లా కలెక్టర్ ఆన్నారు. "కపాస్ కిసాన్" మొబైల్ యాప్ ద్వారా పత్తి రైతులకు సులభ మైన విక్రయ ప్రక్రియ అన్నారు.

**పత్తి రైతులకు శుభవార్త!**
2025–26 పంట సంవత్సరం లో కనీస మద్దతు ధర (ఎంఎస్ పి) కింద కాటన్ కార్పొరేషన్ ఆ ఫ్ ఇండియా (సిసిఐ ) కు పత్తి ని (కపాస్) విక్రయించేందుకు, కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేసి న "కపాస్ కిసాన్" మొబైల్ యాప్ ను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు.రైతులు తమ పత్తిని ఎం ఎస్ పి కింద విక్రయించాలంటే, ఈ యాప్ ద్వారా ముందుగా నమోదు చేసుకోవడం అవసరం.

**యాప్ లభ్యత:**
గూగుల్ ప్లే స్టోర్ (అన్రాయిడడ్)
ఆపిల్ ఐవొఎస్ స్టోర్ (ఐ ఫోన్)

**యాప్ ఉపయోగాలు:**
రైతు నమోదు,పత్తి విక్రయానికి స్లాట్ బుకింగ్,ధరల సమాచా రం,సమీప సిసిఐ కొనుగోలు కేంద్రాల వివరాలు,తదితర సమాచారం తెలుసుకోవచ్చని కలెక్టర్ సూచించారు.
రైతులు వెంటనే "కపాస్ కిసాన్" యాప్ ను డౌన్లోడ్ చేసుకుని, తమ వివరాలతో నమోదు చేసుకోవాలని కోరా రు. ఇది రైతులకు పారదర్శ కంగా, వేగంగా, సురక్షితంగా పత్తి విక్రయించే అవకాశాన్ని కల్పిస్తుందని అన్నారు. అనం తరం పత్తి కొనుగోళ్లకు కార్యా చరణ పై చర్చించి పలు అంశా లపై దిశా నిర్దేశం చేశారు. జిల్లా లో 2025–26 ఆర్థిక సంవత్స రం ఈ వానాకాలం సీజన్ లో 5 వ్యవసాయ మార్కెట్ కమిటీ ల పరిధి(ఆదిలాబాద్, బోథ్, ఇంద్రవెల్లి, ఇచ్చోడ, జైనథ్)లో వ్యవసాయ శాఖ నివేదిక ప్రకా రం 4,31,042 ఎకరాలలో 33.47 లక్షల క్వింటాళ్లు పత్తి పంట సాగు చేయబడుతుంద ని అంచనా వేస్తున్నారు. జిల్లా లో11 సిసిఐ, 36 జిన్నింగ్ కేం ద్రాల్లో రోజుకు సగటున 10,4 90 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేయడం జరుగుతుందని అ న్నారు.సిసిఐ మార్గదర్శకాల ప్రకారం పత్తి పంటను క్వింటా లుకు 7521/– రూపాయల క నీస మద్దతు ధరతో కొనుగోలు చేయడం జరుగుతుందని పే ర్కొన్నారు. రైతులు ఆధార్ ప్రా మాణికం కావున వెంట ఉంచు కోవాలని, ఓటీపీ, క్యూఆర్ కో డ్, బయోమెట్రిక్ లను విని యోగించుకోవాలని సూచిం చారు. రైతులు"కపాస్ కిసాన్" మొబైల్ యాప్ ద్వారా స్వీ య–నమోదు ఆధారిత స్వీ య–నమోదు ప్రతిపాదించబ డిందని పేర్కొన్నారు. రైతులు ఎం ఎస్ పి కింద సిసిఐ కి పత్తి ని విక్రయించడానికి తప్పని సరిగా స్లాట్ను నమోదు చేసు కోవాలని అన్నారు. ఏఈఓ లు గ్రామంలోని రైతులను గుర్తించి వారికి అవగాహన కల్పించాలని, రైతులు వ్యవ సాయ శాఖ అధికారులను సం ప్రదించి స్లాట్ లను బుక్ చే సుకోవాలని ఆన్నారు. అమ్మ కాలు %ఽ% కొనుగోలు, నాణ్యత తనిఖీలు (ఉదా., తేమ శాతం) పర్యవేక్షించడానికి రైతుల ఫి ర్యాదులను పారదర్శకంగా ప రిష్కరించడానికి స్థానిక పర్య వేక్షణ కమిటీ (ఎల్ఎంసి )"ని ఏర్పాటు చేయాలని, ఏదైనా సమస్య ఏర్పడితే, "స్థానిక ప ర్యవేక్షణ కమిటీ సిసిఐ కొను గోళ్లను వాయిదా వేయవచ్చని అన్నారు.మార్కెట్ యార్డులు, జిన్నింగ్ ఫ్యాక్టరీలలో ఎలక్ట్రా నిక్ వెయి బ్రిడ్జిలు, కాటన్, తే మ మీటర్లు వంటి అన్ని మౌలి క సదుపాయాలను సిద్ధం చే యాలని, వెయి బ్రిడ్జిలు ప్రారం భానికి ముందు లీగల్ మెట్రా లజీ విభాగం ద్వారా ధృవీక రణ పూర్తిచేయాలని సూచిం చారు.అన్ని మార్కెట్ యార్డ్ లు, జిన్నింగ్ మిల్లుల వద్ద రై తులు, పశువుల కోసం తాగు నీరు ఏర్పాటు చేయాలనీ, మ రుగుదొడ్ల మరమ్మతులు అక్టో బర్ 15 నాటికి పూర్తి చేయా లని ఆదేశించారు.అగ్నిమాపక శాఖ అధికారులు అన్ని జిన్నిం గ్ మిల్లులను సందర్శించి అగ్ని ప్రమాదాల నివారణకు అవస రమైన పరికరాలను అందించా లని, సంబంధిత సంస్థలకు త దనుగుణంగా సర్టిఫికెట్ జారీ చేయాలని ఆదేశించారు.స్థానిక రవాణా సంఘాలు సిసిఐ గోడౌ న్ల నుండి తీసుకున్న రవాణా చర్యలను పరిశీలించాలని, రవాణా శాఖ అధికారులకు ఆదేశించారు. జిన్నింగ్ మిల్లు లకు 15 అక్టోబర్ లోగా నిరం తర విద్యుత్ సరఫరా అయ్యే లా చర్యలు చేపట్టాలని విద్యు త్ శాఖ ఎస్ ఈని ఆదే శించా రు.పత్తి ఎం ఎస్ పి కార్యకలా పాలు సజావుగా సాగేందుకు కొనుగోలు కేంద్రాల వద్ద ట్రాఫిక్, శాంతిభద్రతల సమస్యలను ని వారించడానికి జిల్లాలోని అన్ని సిసిఐ, జిన్నింగ్ మిల్లుల కేంద్రా ల వద్ద తగినంత పోలీసు రక్ష ణ కల్పించాలని అన్నారు. సీజ న్ కు ముందు అందరు రైతుల కు పత్తి కొనుగోలు కేంద్రాలు, స్లాట్ బుకింగ్, టోల్ ఫ్రీ నంబర్, కొనుగోలు కేంద్రాల స్థానాలపై గురించి సమాచారం అందిం చాలని అన్నారు.ఈ కార్య క్ర మంలో అదనపు కలెక్టర్ శ్యా మలాదేవి, సబ్ కలెక్టర్ యువ రాజ్, ట్రైనీ కలెక్టర్ సలోని, డీ ఎస్పీ జీవన్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి గజనంద్ ,సంబంధిత అధికారులు, తదితరులు పా ల్గొన్నారు.

## సమాచార హక్కు కార్యకర్త అష్రఫ్‌కు జరిగిన ప్రమాదం పై సమగ్ర దర్యాప్తు జరపండి.

డిఎస్పిపికి విన్నవించిన ఆర్టిఐ కార్యకర్తల బృందం



సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి న్యూస్: ప్రతినిధి కబీర్ అహ్మద్:

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్‌నగర్ కు చెందిన సమాచార హక్కు కార్యకర్త లు అష్రఫ్, అజీమ్ లకు జరిగిన రోడ్డు ప్రమాద సంఘటనపై సమగ్ర దర్యాప్తు జరపాలని రాష్ట్ర జస్టిస్ యాక్సిస్ నెట్ వర్క్ సంస్థ, సమాచార హక్కు రక్షణ చట్టం 2005, సమాచార హక్కు కార్యలర్తల బృందం డిఎస్పి వహిదోద్దిన్ కు విన్నవించారు. ప్రమాదంలో మరణించిన డాక్టర్ అజీమ్ అంతక్రియలలో పాల్గొన్న అనంతరం, గాయాలపాలైన అర్టిఐ కార్యకర్త అష్రఫ్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం సిర్పూర్ కాగజ్‌నగర్ నగర్ డిఎస్పి యండి.వహిదొద్దిన్ ను కలిసి ప్రమాద సంఘటన పై జరుగుతున్న విచారణ ను అడిగి తెలుసుకున్నారు. నిత్యం సమాచార హక్కు దరఖాస్తులు వెస్తు ప్రభుత్వం లో జవాబుదారి పెంపొందించుటకు, తద్వారా అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తున్నందున అష్రఫ్ పై దాడి జరిగే అవకాశం వున్నందున ప్రమాదంలో ఎమైన కుట్ర కొణం పై కూడా విచారణ జరపాలని కోరారు. సమగ్ర దర్యాప్తు చేస్తున్నామని డిఎస్పి వివరించినట్లు సమాచార హక్కు కార్యకర్త లు సతిష్, పి.శంకర్, డా.,కమలాకర్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్టిఐ కార్యకర్తలు జస్టిస్ యాక్సిస్ నెట్ వర్క్ సభ్యులు సురేష్, నరేందర్, సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ సభ్యులు కబీర్, లింగయ్య, ప్రవీణ్, కిరణ్, కృష్ణ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని

**వినతిపత్రం అందించిన తాజా మాజీ కౌన్సిలర్లు**

కాగజ్ నగర్ రూరల్: సెప్టెంబర్24 (ప్రజా జ్యోతి)



కాగజ్‌నగర్ కాపువాడ సంజీవయ్య కాలనీ మధ్యలో మంజూరైన రైల్వే అండర్ బ్రిడ్జి పనులు వేగంగా ప్రారంభించాలి అని మాజీ కౌన్సిలర్లు పిర్సింగుల జయచందర్, గోడిసెల ఎల్లేష్ కాలనీవాసులతో కలిసి సబ్ కలెక్టర్ శుద్ధ శుక్లా, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే ట్రాఫిక్ సమస్యలు తగ్గి, ఆసుపత్రులు, స్కూల్స్, రైల్వే స్టేషన్, స్మశానవాటిక, కబ్రస్తాన్ రాకపోకలు సులభమవుతాయని వారు తెలిపారు.

## మెడికల్ సీటు సాధించిన విద్యార్థికి సన్మానం



తాండూర్ సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి)

ఇటీవల విడుదలైన నీట్ ఫలితాలలో తాండూరు మండలం అచులాపూర్ కొమ్ముగూడెం కి చెందిన రిటైర్డ్ సింగరేణి కార్మికులు పెరుగు లింగయ్య పాపమ్మ దంపతుల కుమారుడు పెరుగు రవిప్రసాద్ మెడికల్ సీటు ఏ కేటగిరీలో సాధించాడు.రవిప్రసాద్ ఇంటర్మీడియట్ హైదరాబాద్ లోని ఎస్ ఆర్ కళాశాల మల్లంపేట్ బ్రాంచ్ లో పూర్తి చేసి మొదటి ప్రయత్నంలోనే మెడికల్ సీటు సాధించాడు.ఈ సందర్భంగా విద్యార్థి రవిప్రసాద్ ని కళాశాల యజమాన్యం జీఎం భగవాన్ రెడ్డి,జోనల్ ఇంచార్జ్ అమరేందర్ రెడ్డి,కళాశాల ప్రిన్సిపల్ వాసు,ఏజీఎం స్వరూప్,అడ్మిషన్ ఇంచార్జ్ లు రాజ్ కుమార్,శ్రీకృష్ణదేవరాయలు,సురేష్ లు అభినందించారు.

## వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు యాప్ రూపకల్పన

**విద్యుత్ శాఖ ఆసిఫాబాద్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ రాథోడ్ శేషారావు**

కొమురం భీమ్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి

కొమురం భీమ్ జిల్లా విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు సాంకేతిక పరంగా సౌకర్యంగా ఉండేలా టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్. యాప్ రూపొందించడం జరిగిందని ఆసిఫాబాద్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ రాథోడ్ శేషారావు ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు తమ ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ లో ప్లే స్టోర్ ద్వారా టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్. యాప్ ను డౌన్లోడ్ చేసుకొని సేవలు పొందవచ్చని, 20 ఫీచర్లతో యాప్ రూపొందించడం జరిగిందని తెలిపారు. రిపోర్ట్ ఆన్ ఇన్సిడెంట్, కన్స్యూమర్ గ్రీవెన్స్, సెల్ఫ్ రీడింగ్, పే బిల్స్, బిల్ హిస్టరీ, ఆన్లైన్ పేమెంట్ హిస్టరీ, నూతన కనెక్షన్, లింక్ ఆధార్ –మొబైల్, డొమెస్టిక్ బిల్ క్యాలిక్యులేటర్, నూతన కనెక్షన్ తీసుకోవడం, పేరు, లోడ్ మార్పు గురించి, పవర్ కన్జప్షన్ గైడ్ లైన్స్, టారిఫ్ డీటెయిల్స్, ఎనర్జీ సేవింగ్ టిప్స్, సేఫ్టీ టిప్స్, ఫీడ్ బ్యాక్, మై అకౌంట్, వినియోగదారుల బిల్లు సమాచారం, వినియోగదారుల పరిధిలోని అధికారి వివరాలు, కాంటాక్ట్ అస్ వంటి 20 ఫీచర్లను పొందుపరచడం జరిగిందని తెలిపారు. సందేహాలు, సమస్యల పరిష్కారం కొరకు టోల్ ఫ్రీ నెంబర్లు 1800 425 0028, 1912 అందుబాటులో ఉంటాయని, వినియోగదారులు 24/7 సేవలు వినియోగించుకోవచ్చని తెలిపారు

## బొగ్గు పెన్షన్ దారుల కుటుంబాలను దసరా పండగ పూట పస్తులుంచకుండా ముందుగా పెన్షన్ జమ చేయాలి

**గజెల్లి వెంకటయ్య, అధ్యక్షుడు,సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం,మంచిర్యాల జిల్లా**

మంచిర్యాల ,24,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )



బొగ్గు పెన్షన్ దారుల కుటుంబాలను దసరా పండగ పూట పస్తులుంచకుండా ముందుగా పెన్షన్ ఇవ్వాలని మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య బుధవారం కోరారు .బొగ్గు పెన్షన్ దారుల కుటుంబాలను దసరా పండగ పూట పస్తులుంచకుండా ఈ నెల 30 న లేదా అక్టోబర్ 1 న సింగరేణి బొగ్గు పెన్షన్ దారులకు వారి వివిధ బ్యాంకు ఖాతాల్లో కోల్ మైన్స్ పెన్షన్ జమ అ య్యేవిధంగా వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం తరుపున ధన్ భాద్ లోని సి ఎం పి ఎఫ్ అధికారులకు ఎస్బిఐ నోడల్ అధికారులకు ఫాక్స్ ద్వారా విన్నవించామని తెలిపారు .ఈ నెల 27 శనివారం బ్యాంకులకు హాలిడే , 28 ఐ ఆదివారం ర బ్యాంకులకు హాలిడే అని , అక్టోబర్ 2 న దసరా పండుగ, గాంధీ జయంతి కాబటి బ్యాంకులకు సెలవులు వచ్చిన కారణంగా ఈ నెల 30 న అక్టోబర్ ,1 న కానీ బ్యాంకులకు సెలవులు లేనందువలన ఈ రెండు రోజులలో పెన్షన్ డబ్బులను విశ్రాంత ఉద్యోగుల బ్యాంకు ఖాతాలలో జమ చేసినట్లైతే దసరా పండుగను సంతోషంగా , ఆహ్లాద పూర్వకంగా కుటుంబ సభ్యులతో జరుపుకుంటారని ,ఈ అవకాశాన్ని కల్పించాలని కోరారు .

## మిషన్ భగీరథ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలి,లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం...

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి భోగే ఉపేందర్**



వాంకిడి, సెప్టెంబర్24( ప్రజా జ్యోతి )

మిషన్ భగీరథ గ్రిడ్ పథకంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు గత ఐదు నెలల నుంచి వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు వారి కుటుంబాలు పస్తులుంటున్నారని అయినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించి ఇతర సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి భోగే ఉపేందర్ హెచ్చరించారు.బుధవారం రోజున జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ గారికి మరియు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మీ గారికి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి భోగ ఉపేందర్ మాట్లాడుతూ ఈనెల 16 నుంచి కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని ఆందోళన కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని అన్నారు ఎన్నికల సమయంలో కాంట్రాక్టు కార్మికులందరికీ పర్మనెంట్ చేస్తామని అధికారులు వచ్చిన ప్రభుత్వం ఎన్నికల తర్వాత కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైందని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు పెండింగ్లో ఉన్న ఐదు నెలల వేతనాలు చెల్లించి ఈఎస్ఐ ఈపీఎఫ్ పూర్తి వివరాలు తెలియజేయాలని అలాగే 20% బోనస్ కనీస వేతనం 26,000 సమాన పనికి సమాన వేతనం జాతీయ పండుగ సెలవులు ఇతర సమస్యలు పరిష్కరించాలని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉదృతం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు చిరంజీవి,తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా కన్వీనర్ చాపిడి బాలేష్, కో కన్వీనర్ షేక్ షకీర్,జంషాద్,కార్మికులు రఫిక్, భగవత్, పురుషోత్తం రవీందర్ కుమార్,సోహైల్, వెంకటేష్, తాజ్, లక్ష్మణ్,శివ,విజయ్, నాగరాజు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక మాఫియా దందా

**జోరుగా వేరే రాష్ట్రాలకు అక్రమ రవాణా అధికారులు మౌనం**

ఆసిఫాబాద్ కొమురం భీమ్ జిల్లా క్రైమ్ రిపోర్టర్ సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పరిధిలో ఇసుక మాఫియా దందా పెరుగుతూనే ఉంది. నదుల తీరాల్లో అక్రమంగా తవ్విన ఇసుకను లారీ ట్రాక్టర్ల రూపంలో పెద్ద ఎత్తున తరలిస్తూ వేరే రాష్ట్రాలకు పంపుతు లక్షల్లో అక్రమ డబ్బు సంపాదించుకొని అధికారులకు పెద్ద మొత్తం లో ముడుపుల పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక అవసరాలకు మాత్రమే వినియోగించాల్సిన ఇసుకను, మాఫియా అధిక ధరలకు వేరే రాష్ట్రాల వారికి విక్రయిస్తున్నారని ఆరోపిస్తున్నారు.
స్థానిక ప్రజల ఆవేదన:
గ్రామాల్లో చిన్న చిన్న ఇళ్ల నిర్మాణం కోసం కూడా ఇసుక దొరకడం లేదు. లారీలు వరుసలుగా వెళ్తున్నా, ఎవరూ పట్టించుకోవడం లేదు, అని స్థానికులు అన్నారు.
అధికారుల నిర్లక్ష్యం: ఇసుక రవాణాను పర్యవేక్షించాల్సిన రెవెన్యూ అధికారులు, పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

**పర్యావరణంపై ప్రభావం:**
పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు %–% అక్రమ ఇసుక తవ్వకాలు కొనసాగితే నది ప్రవాహం మార్పు, భూసరళత దెబ్బతినడం, భూగర్భ జలాల క్షీణత వంటి సమస్యలు వస్తాయని ఆందోళన చెందుతున్నారు వెంటనే జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని అక్రమ రవాణాను ఆపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. కొమురం భీం జిల్లాలో ఇసుక మాఫియా దందా అధికారుల నిర్లక్ష్యంతో పెద్ద మొత్తంలో కొనసాగుతొంద్ది , స్థానికులు మరియు పర్యావరణ వర్గాలు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు జిల్లాలో లారీ లా రూపంలో ఇసుకను అక్రమంగా వేరే రాష్ట్రాలకు తరలింపు స్థానిక అవసరాలకు ఇసుక కొరత, ధరలు పెరిగి సామాన్య ప్రజలకు ఇబ్బంది రెవెన్యూ అధికారులు, పోలీసులు నిర్లక్ష్యం, స్పందన లేదు పర్యావరణవేత్తల హెచ్చరిక నదీప్రవాహం మార్పు, భూసరళత, నీటి వనరుల క్షీణత అక్రమ రవాణాపై తక్షణ కఠిన చర్యలు, ఇసుక మాఫియాను అడ్డుకోవాలి

# సింగరేణి కార్మికులకు పూర్తిస్థాయిలో లాభాల్లో వాటాను చెల్లించాలి

**తక్కువ పెన్షన్ పొందుతున్న బొగ్గు విశ్రాంత కార్మికుల సమస్య కోసం కృషి చేస్తాను**

**ప్రజల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది**

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సరిపడా నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలి**

**" ప్రజా జ్యోతితో " సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు మాటామంతి**

మంచిర్యాల ,24,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి



సింగరేణి కార్మికులకు పూర్తిస్థాయిలో లాభాల్లో వాటాను చెల్లించాలని ,పూర్తిస్థాయిలో పంచకపోవడంతో కార్మికులు సంతోషంగా లేరని సిర్పూర్ బిజెపి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన " బిజెపి సమావేశానికి" వచ్చిన సందర్భంగా " ప్రజా జ్యోతితో" పలు అంశాపై ఆయన మాటామంతి లాగా మాట్లాడారు. ఇటీవల సింగరేణి కార్మికులకు ఇచ్చిన లాభాల వాటా అంశంపై ఆయన మాట్లాడుతూ, సింగరేణికి వచ్చిన లాభాలలో పూర్తిస్థాయిలో సింగరేణి కార్మికులకు రావాల్సిన వాటాను పంచితే బాగుండేదని అన్నారు. పూర్తిస్థాయిలో వారికి రావాల్సిన లాభాల వాటాను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదని, ఇందులో నుంచే నూతన గనుల ఏర్పాటుకు, అభివృద్ధికి అంటూ కొంత మొత్తాన్ని పక్కన పెట్టడం సరికాదని పూర్తి లాభాలను కార్మికులకు ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. సింగరేణి మొత్తం యాంత్రికరణ వైపు పోతున్నదని, కొత్తగా ఉద్యోగాల కల్పనలేదని, ఈ ప్రాంతంలో నిరుద్యోగులు పెరిగిపోతున్నారని, కొత్త బావులను కూడా ఏర్పాటు చేయడం లేదని, కొత్త బావులను ఏర్పాటు చేసి కొత్త రిక్రూట్మెంట్ తో యువతకు ఉపాధి కలిపించాలని అన్నారు. సింగరేణి నిధులను సింగరేణి ప్రాంతాల అభివృద్ధికి కేటాయించకుండా, ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని ఆరోపించారు . రాజీవ్ గాంధీ అభయ హస్తం పేరున సింగరేణి నిధులను వాడుకోవడం కారణంగా స్థానికంగా అభివృద్ధి కుంటు పడుతున్నదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ,సింగరేణి యాజమాన్యం కార్మికుల పక్షాన నిలబడి వారికి న్యాయం చేయాలని కోరారు. సింగరేణి లో సుదీర్ఘ కాలం పనిచేసి పదవి విరమణ పొంది తక్కువ పెన్షన్ తీసుకుంటూ ఘోస పడుతున్న బొగ్గు గనుల (సింగరేణి) విశ్రాంత ఉద్యోగుల బాధలపై , వస్తున్న తక్కువ పెన్షన్ అంశంపై ఆయన స్పందిస్తూ, బొగ్గు గని కార్మికులకు కనీస పెన్షన్ పెంచాలని పార్లమెంట్లో మాట్లాడే విధంగా తన ప్రయత్నం చేస్తానని, 1998 పెన్షన్ స్కీం ప్రకారము అతి తక్కువ పెన్షన్ తో సింగరేణి విశ్రాంత ఉద్యోగులు, వారి కుటుంబాలు చాలా ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని, అలాంటి వారికి పెన్షన్ పెంచాల్సిన అవసరం ఉన్నదని, ఈ విషయాన్ని పార్లమెంట్ లో, అసెంబ్లీలో చర్చకు వచ్చేలా చూస్తానని, తమ బిజెపి నేత కేంద్ర కేంద్ర బొగ్గు గనుల మంత్రి కిషన్ రెడ్డి తోపాటు, కేంద్రమంత్రి బండి సంజయ్ ల దృష్టికి కూడా ఈ ముఖ్యమైన అంశాన్ని తీసుకెళ్తానని , సింగరేణి విశ్రాంత ఉద్యోగులు వారి కుటుంబాలు ఆందోళనకు గురి కావద్దని అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. పెన్షన్ స్కీమ్ లో పేర్కొన్న విధంగా రివిజన్ చేయాలని అన్నారు.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవడానికి బిజెపి వ్యూహం ఏమిటని ప్రశ్నించగా, బిజెపి వ్యూహం బిజెపికి తప్పకుండా ఉంటుందని, అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకుంటామని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని ,వాటిని ఎండగట్టే ప్రయత్నం చేస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు విషయంలో విఫలమైందని, స్థానిక సంస్థల ఎన్నికలను ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఒక వేదికగా ఉపయోగించుకుంటామని అన్నారు. ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు గాని, ప్రజల పట్ల వారు అవలంబిస్తున్న దాష్టికాలు కానీ, సంక్షేమ పథకాల అమలు లేని విషయాన్ని ప్రజల ముందు పెట్టి ఎండగడతామని, ఈ విషయాలన్నీ ప్రజల ముందు ఉంచి ఎన్నికల్లో కొట్లాడి విజయం సాధిస్తామని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గాని, మంచిర్యాల జిల్లాలో గాని అభివృద్ధి పనుల విషయాలపై బిజెపి పాత్ర ఏమిటి అని ప్రశ్నించగా, తెలంగాణ రాష్ట్రంలో 8 మంది ఎమ్మెల్యేలు బిజెపి తరఫున గెలిచారని, ఒక ఎమ్మెల్యే తమ పార్టీని విడిచి వెళ్లిపోయారని, ఏడుగురు ఎమ్మెల్యేలం ఉన్నామని తప్పకుండా అసెంబ్లీలో కానీ, బయట కానీ సమర్థవంతమైన ప్రతిపక్ష పాత్రను పోషిస్తామన్నారు . ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు, అలాగే మంచిర్యాల జిల్లాలకు అన్ని రకాల అభివృద్ధి పనుల కోసం నిధుల గురించి అడుగుతామన్నారు. ఇప్పటివరకు మున్సిపాలిటీలకు గాని గ్రామపంచాయతీలకు గాని ప్రభుత్వం ఒక్క పైసా కూడా కూడా ఇచ్చిన దాఖలాలు లేవని, ఎమ్మెల్యేలకు ఇవ్వాల్సిన అభివృద్ధి పనుల నిదులను కూడా ఇవ్వడం లేదని మొత్తంగా నిధులు ఇవ్వకుండా అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ముఖ్యమంత్రిని ఇక్కడ ఉన్న మంత్రిని అడుగుతున్నానని అన్నారు .ఈ విషయం లో రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించాలని, తప్పకుండా నిధులను కేటాయించాల్సిందే అని, వెనుకబడ్డ ప్రాంతమైన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చాలా అభివృద్ధి పనులు చేయాల్సిన అవసరం ఉన్నదని సరిపడ నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

# జీఓ నెం. 51 ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి




గురి



**సీఐటీయు రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు**

**జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టిన గ్రామ పంచాయతీ కార్మికులు**

మంచిర్యాల ,24,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )

బకాయి వేతనాలు చెల్లించరా ,పైసలు లేక పస్తులతో పండగలు చేసుకొమ్మంటరా, బతుకమ్మ,దసరా,దీపావళి పండుగలకు గ్రామ పంచాయితీ కార్మికులు అర్హులు కాదా, వీళ్ళు పండగలు జరుపుకోవద్దా అని గ్రామ పంచాయతీ కార్మికులు అవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ( సీఐటీయూ) ఆధ్వర్యంలో బుధవారం మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ)కి వినతిపత్రం ఇచ్చారు . ముఖ్య అతిథిగా హాజరై న సీఐటీయు రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలోని గ్రామాలన్నిటిని పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజలను అనారోగ్య బారిన నుండఛి కాపాడుతున్న గ్రామపంచాయతీ కార్మికుల పరిస్థితి చాలా దయనీయంగా మారుతుందన్నారు . ప్రతినెలా వేతనాలు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తే, మరో వైపు అధికారులు అధిక పని భారం మోపుతూ తొలగిస్తామంటూ బెదిరింపులకు చేస్తున్నారని అన్నారు .రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 73, 74 రాజ్యాంగ సవరణల ప్రకారం మూడంచెల స్థానిక సంస్థలకు నిధులు, విధులు మరియు నిర్వహణ పూర్తిస్థాయిలో అందిస్తామని, గ్రామపంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు అందజేస్తామని, హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని, తమ ఎన్నికల మేనిఫెస్టోలో హామీనిచ్చిందని, పంచాయితీ కార్మికుల సమస్యల పరిష్కారానికై ఆందోళన –పోరాటాలు చేస్తున్న నేపథ్యంలో స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి పంచాయతీ కార్మికుల వేతనాల చెల్లింపు ప్రక్రియలో జరుగుతున్న ఇబ్బందులకు శాశ్వతమైన పరిష్కారం చేపడతామని, పంచాయతీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వలె గ్రీన్ ఛానల్ ద్వారా 2025 జనవరి నుంఛి నేరుగా ప్రభుత్వమే కార్మికుల అకౌంట్లలో వేతనాలు చెల్లిస్తామని ప్రకటించారని , కానీ నేటి వరకు 2 నెలలు గడిచిన వేతనాలు రాష్ట్ర ప్రభుత్వం చెలించలేదన్నారు . తెలంగాణ రాష్ట్రంలోనే పెద్ద పండుగ దసరా అని, కానీ నేడు కార్మిక వర్గం పండగ జరుపుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల కుటుంబాలలో కన్నీళ్లను మిగిల్చిందన్నారు . సీఐటీయు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ, వినాయక చవితి ప్రారంభం నుంఛి దసర నవరాత్రులు ముగిసే వరకు పంచాయతీ కార్మికుల పైన తీవ్రమైన పని భారం పెంచుతున్నారని, అధనపు పనికి అధనపు వేతనం చెల్లించకపోగా పండుగల సందర్భంగా ప్రమాదాలలో కార్మికులు మరణిస్తే ఏలాంటి నష్ట పరిహారం చెల్లించడం లేదన్నారు . గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా సిబ్బందికి ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, గణపతి నిమజ్జనం , దేవి నవరాత్రుల సందర్భంగా పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న క్రమంలో ప్రమాదాలకు గురౌతున్న కార్మికులకు ప్రభుత్వం 20 లక్షల నష్టపరిహారం చెల్లించాలని, అధనపు పనికి అధనపు వేతనం చెల్లించాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు . ఈ కార్యక్రమంలో సిఐటియు మాజీ జిల్లా కార్యదర్శి సంకె రవి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గోమస ప్రకాష్, చల్లూరి దేవదాస్, అంబటి లక్ష్మణ్ సీఐటీయు జిల్లా నాయకులు, సాగర్, సుధాకర్ గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, యశోద,లత పోసవ్వ,లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## తుంపెల్లి వాగుపై హై లెవెల్ వంతెన నిర్మించా లని డివైఎఫ్ఐ ఆధ్వ ర్యంలో ప్రజలతో కలిసి నిరసన

**ఆసిఫాబాద్ నుండి శేఖంగొండి గ్రామం వరకు రోడ్డుపై గుంతలు పూడ్చాలి**

**డివైఎఫ్ఐ జిల్లా కార్య దర్శి గోడిసెల కార్తీక్**

సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి కబీర్ అహ్మద్:



కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్ మండల కేంద్రంలోని తుంపెల్లి పెద్దవాగు వద్ద డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి నిరసన కార్యక్రమం తెలియజేశారు.ఈ సంద ర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్ మాట్లాడుతూ జిల్లా కేం ద్రానికి కుతవేత్త దూరంలో ఉన్న తుంపెల్లి పెద్దవాగు లో లెవెల్ వంతెన అకాల వర్షాల కారణంగా వంతెన నుంచి వాగు ఉప్పంగి పోతుంది, ఆసిఫాబాద్ నుంచి తుంపెల్లి మాలాన్ గొంది,శేఖంగొండి మరియు తిర్యానీ మండలానికి వెళ్లాలంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు, ఎన్నో ఏళ్లుగా ప్రజా ప్రతినిధులుగా గెలిచిన నాయకులు ఈ ప్రాంతంలో ఉన్న కనీసం వంతెన నిర్మించాక పోవడం చాలా బాధాకరం ప్రజల ఓట్లతో గెలిచిన నాయకులు వ వంతెన నిర్మించడంలో పూర్తిగా విఫలం అయ్యా రని,ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు స్పందించి తుంపెల్లి వాగుకు వంతెన నిర్మాణాన్నికి నిధులు మంజూరు చేసి వంతెన నిర్మించే విధంగా చూడా లని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు,దాంతో పాటు ఆసిఫాబాద్ నుంచి తుంపెల్లి మాలాన్ గొంది శేఖంగొండి గ్రామలకు రోడ్డు గుంతల మయంతో ఉంది వాటిని కూడా పూడ్చాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కుర్సంగే జంగు,సిడం సుద్దు కుర్సంగే దేవ్రావు,అత్రం నైకు తదితరులు పాల్గొ న్నారు

## తెలంగాణలో తమిళ సంప్రదాయాలు

మంచిర్యాల ,24,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )



భారతదేశంలో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు తమ మతాచారాల ప్రకారం పండుగలు జరుపుకోవడం ఒక ఆనవాయితీ, ప్రత్యేకంగా దసరా నవరాత్రులలో పూల పండుగ 'బతుకమ్మ' గొప్పగా ఆడ పడచులు జరుపుకుంటారు. తెలంగాణా రాష్ట్రంలో విభిన్న రాష్ట్రాల నుంచి వలస వచ్చిన బిహారీలు ఛట్ పూజ, బెంగాళీలు దుర్గా పూజ, మలయాళీలు ఓనమ్, మరాఠీలు గుడ్ పావ్, గణేష్ చవితి, ఒడిశా వారు జగన్నాథ్ రథ యాత్ర జరుపుకుంటారు. దాదాపు 400 సంవత్సరాల క్రితం శ్రీభగవద్రామానుజులు స్థాపించిన శ్రీ వైష్ణవ మత వ్యాప్తి కొరకు తమిళనాడులోని శ్రీవైష్ణవుల దివ్య క్షేత్రాలు శ్రీరంగం, కాంచీ పురం నుంచి ఆళ్వారుల సంతతికి చెందిన వైష్ణవ గురువులు కొంతమంది తెలంగాణ రాష్ట్రంకు వలస వచ్చి స్థిర నివాసం ఏర్పరచుకొని ప్రజలకు వైష్ణవత్వం బోధిస్తూ వారిని శిష్యులుగా స్వీకరించి మంత్రోపదేశం చేయడంతో ఆ శిష్యులు గురుదక్షిణ క్రింద వైష్ణవ గురువులకు భూమి దానం చేయడంతో ఆ భూమి ద్వారా వచ్చిన ఆదాయం తో జీవనం కొనగిస్తూ వచ్చారు.ఈ శ్రీ వైష్ణవ గురువులలో శ్రీ కూరత్తళ్వార్ సంబధికులు శ్రీ వేద వ్యాస, శ్రీ పరాశర, ఆళవందార్, మరతమ్మాళ్, తిరునంతల్వార్, అమ్మింగి అమ్మాళ్, కిడాంబి వంశస్తులు ఈ శరన్నవ రాత్రులను ప్రత్యేక విభిన్నరీతిలో జరుపుకుంటారు. ప్రస్తుతం ఈ కుటుంబాలు ఇతర జిల్లాలతో పాటు హైదరాబాద్, ఖమ్మం, వరంగల్ జిల్లాలో ఎక్కువగా నివసిస్తున్నారు. ఈ వేదవ్యాస వంశస్తు ల్లో మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం కోమటిపల్లిలో జన్మించిన వారిలో చలన చిత్ర రచయిత దర్శకులు జె.కె భారవి, శ్రీ రంగ భట్టర్, ముఖ్యులు. సింగరేణి బొగ్గు గని ప్రాంతమైన శ్రీరాంపూర్ లో ఫిట్టర్ గా పని చేసినప్పుడు ట్రేడ్స్ మెన్ హక్కుల కొరకు ఉద్యమించి ఉద్యోగ విరమణ పొంది ప్రస్తుతం హైదరాబాద్ లో నివసిస్తూ జాతీయ స్థాయిలో బొగ్గు విశ్రాంత ఉద్యోగుల సంక్షేమం కొరకు నిరంతరం శ్రమిస్తున్న ఆళవందార్ వేణు మాధవ్ కూడ శ్రీ వైష్ణవ మతస్తులే. ఆశ్వయుజ పాడ్యమి నాడు వారి ఇండ్లలో చెక్క బొమ్మల కొలువు ఏర్పాటు చేసుకొని ఉదయం సాయం త్రం అట్టి బొమ్మల కొలువుకు హారతి ఇస్తూ, దేవత మూర్తులకు పిండి వంటలలో మొదటి రోజు ఒబ్బట్లు, రెండవ రోజు చక్కెర పొంగలి, మూడవ రోజు పులి హోర, దద్ధోజనం, నాల్గవ రోజు పాయసం బజ్జిలు, ఐదవ రోజు మూల నక్షత్రం రోజు సరస్వతి పూజ రోజు అనాదిగా వారి గృహల్లో భద్ర పర్చుకున్న తాళ పత్ర గ్రంథాలను పూజించడం, కుడుములు నైవేద్యం ఇవ్వడం ఆరవ రోజు లడ్డులు, ఏడవ రోజు పప్పు గారెలు, పాయసం, మహర్నవమి రోజు మహా లక్ష్మి పూజ నిర్వహించి , విజయ దశమి రోజు ఇష్టమైన తీపి వంటలు నైవేద్యం చేసి ప్రతి రోజు ముత్తైదువులను పేరంటాలకు పిలిచి తాంబూలం ఇచ్చి వైభవంగా జరుపుకుంటున్నారు. విజయ దశమి రోజు తరువాత శ్రావణ నక్షత్రం రోజు బంధువులను, స్నేహితులను పిలిచి వాయనాలు ఇచ్చి చెక్క దేవత బొమ్మల కొలువులకు ఉద్వాసన పలికి తరతరాలుగా వస్తున్న వారి ఆచారాలు, సంప్రదాయాలను మర్చిపోకుండా జరుపుకోవడం వీరికి ధర్మం పట్ల వారికి ఉన్న ఆధ్యాత్మిక భావన.. ఈ చెక్క దేవత బొమ్మలను నూతనంగా వివాహం జరుపుకుని అత్తారింటికి వెళ్లేటప్పుడు నూతన వదువు చీర ఒడిలో ఉంచి ఆనవాయితి కొనసాగించమని వధువు తల్లిదండ్రులు చెబుతారు. నేటి తరానికి భక్తి అందిస్తూ కృషి జరుపుకోవడం ఈ శ్రీ వైష్ణవుల కుటుంబాల ప్రత్యేకత. ఇలాంటి విభిన్న రీతి లో తమిళులు వారి సంప్రదాయం ఇంకను కొనసాగించ డంలో తెలంగాణ ప్రజల ఆదరణ, ఆప్యాయతలే కారణం అని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు




వాంకిడి, సెప్టెంబర్24( ప్రజా జ్యోతి)

వాంకిడి మండల కేంద్రంలోని అంబేద్కర్ నాగర్ లోని మంజూరైనా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించిన వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్నులే నారాయణ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు దుర్గం ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు జాడే సోమా, ఉప్రే ధర్మ, అంబేద్కర్ సమాజ్ పెద్దలు, దొంగ్రే రమేష్, మహాత్మా రాజేంద్ర ప్రసాద్ ఉప్రే రాజేశ్వర్, మాజీ వార్డ్ సభ్యులు మహాత్మా దేవాజీ, గ్రామ పంచాయతీ కార్యదర్శి శివకుమార్, కారోబార్ శంకర్, ఇందిరమ్మ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు.

**పట్టాలు ఉన్న గిరిజనులు అటవీ భూములను ఆక్రమించారు.ఎఫ్.డి.ఓ రామ్మోహన్**

జన్నారం,సెప్టెంబర్24(ప్రజాజ్యోతి)



అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని జన్నారం ఎఫ్.డి.ఓ రామ్మోహన్ అన్నారు.మండల కేంద్రంలోని అటవీశాఖ డివిజన్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జన్నారం డివిజన్ ఇంధనపెల్లి రేంజ్ కవ్వాల్ సెక్షన్ లోతొర్రే బీట్ లోని పాలగోరి ప్రాంతంలో ఉన్న అటవీ భూములను ఆసిఫాబాద్ జిల్లా జైనూర్, సిర్పూర్ (యు), లింగాపూర్, మండలాలకు చెందిన గిరిజనులు ఆక్రమించుకొని చెట్లను నరికిన వారిలో 26 మంది పై కేసులు నమోదు చేసి ఈనెల 18న కోర్టులో హాజరుపరచగా కోర్టు 14 రోజు రిమాండ్ విధించిందని,ఇంకా దాదాపు 20 మంది ఉన్నారని, వీరందరికీ వారి జిల్లాలో దాదాపు 5 ఎకరాల నుండి 10 ఎకరాల ప్రభుత్వం ఇచ్చిన భూములు ఉన్నాయని ,ఐనా కూడ వారు ఇక్కడికి వచ్చి అటవీ భూములను అక్రమించుకుంటున్నారని తెలిపారు.వారి భూములకు సంబంధించిన వివరాలను అటవీశాఖ కార్యాలయంలోని స్క్రీన్ పై చూపించారు.త్వరలోనే జిల్లా కలెక్టర్ కు ఈ వివరాలను తెలియజేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే.



మందమర్రి , సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి):

మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని ఆర్.కే.వన్.ఏ అండర్ బ్రిజ్ కేంద్రంగా ఏర్పాటు చేసిన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు. దసరా నవరాత్రుల సందర్భంగా ఆర్.కే.వన్.ఏ వద్ద ఏర్పాటు చేసిన అమ్మవారికి బుధవారం మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓదెలు మాట్లాడుతు కార్మిక ప్రాంతంలో బతుకమ్మ, దసరా నవరాత్రుల వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని కోరారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెనక్కి తీసుకుంటాం - తహసిల్దార్ సతీష్..

మందమర్రి , సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి):




మందమర్రి మండలంలో అర్హులకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెనక్కి తీసుకుంటాం అని తహసిల్దార్ సతీష్ కుమార్ అన్నారు. పట్టణంలో 243 మంది నిరుపేద కుటుంబాలను గుర్తించి ఇండ్లు కేటాయించడం జరిగింది అని అన్నారు. అత్యధిక కుటుంబాలు నివాసం ఉండటం లేదని అన్నారు. మరో వారం రోజుల గడువు లోపు కేటాయించిన ఇండ్లలో ఉండని యెడల వెనక్కి తీసుకుంటాం అని అర్హులైన వారికి కేటాయింపు చేస్తామని ప్రకటన ద్వారా తెలిపారు.

## నేడు కలకత్తాలో పెర్ఫార్మన్స్ లింక్ రివార్డ్( పిఎల్ఆర్ ) బోనస్ పై చర్చ

**క్లియరెన్స్ ఇచ్చిన కోర్టు**

**ఎంత పెరుగుతుందనే దానిపై బొగ్గు గని కార్మికుల్లో ఉత్కంఠ**



మంచిర్యాల ,24,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )

నేడు కలకత్తాలో పిఎల్ఆర్ ( దీపావళి) బోనస్ పై చర్చ జరగడానికి బుధవారం కోర్టు.. క్లియరెన్స్ ఇచ్చిన నేపద్యం లో బొగ్గు కార్మికులకు 2025 సంవత్సరానికి సంబంధించిన పెర్ఫార్మన్స్ లింక్ రివార్డ్( పిఎల్ఆర్ ) బోనస్ ( సింగరేణిలో దీపావళి బోనస్ ) పై కోల్ ఇండియా, జాతీయ సంఘాల మధ్య నేడు సమావేశం జరుగనున్నది . ఈ మేరకు కోల్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గౌతమ్ బెనర్జీ కూడా బుధవారం సమావేశంలో పాల్గొనే సంస్థల,సంఘాల ప్రతినిదులకు లేఖ రాశారు. గౌరవ కలకత్తా హైకోర్టు నేడు(భుదవారం ) తన ఉత్తర్వుల ద్వారా ఈనెల ఈనెల 22 నాటి తన ఉత్తర్వులను సవరించిందని, క్లియరెన్స్ ఇచ్చిందని, ప్రాతినిధ్యం వహిస్తున్న ఇండియన్ నేషనల్ మైండ్ వర్కర్స్ ఫెడరేషన్ ను జేబీసీసీఐ -%శ×% కమిటీ లో ఆరవ ప్రామాణికరణ కమిటీ సమావేశంలో పాల్గొనడానికి అనుమతించిందని బోనస్ సమస్యలను పరిగణలో తీసుకునే ఉద్దేశంతో ఐఎన్టీయూసీ ప్రతినిధులుగా కాకుండా బొగ్గు గని కార్మికుల ప్రతినిధిగా మాత్రమే అనుమతించినట్లు తెలిపారు. ఇక సింగరేణి నుంచి గౌతమ్ పొత్రూ,ఐఏఎస్ డైరెక్టర్( పా ) కు ఆహ్వానం అందింది. దాంతో బొగ్గు గని కార్మికుల్లో ఎంత మెరుగు పెరుగుతుందనే దానిపై ఉత్కంఠ నెలకొన్నది . బొగ్గు కార్మికులకు 2025 సంవత్సరానికి ఎంత మేరకు చెల్లింపు అనే అంశాన్ని నిర్ణయించడానికి జరగవలసిన కోల్ ఇండియా జేబీసీసీఐ -%శ×% కమిటీ సమావేశం గత రెండు రోజుల నుంచి వాయిదా పడుతూ వస్తున్నది. ఈనెల 22న జరగాల్సిన సమావేశం కోర్టు కారణంగా రద్దయింది. అయతే బుధవారం కోర్టు క్లియరెన్స్ ఇవ్వడంతో నేడు కోల్కతా లో వాడి,వేడిగా ఈ సమావేశం జరగనున్నదని సమాచారం అందింది . కలకత్తా హైకోర్టు కోల్ ఇండియా జేబీసీసీఐ-%శ×% కింద ఏర్పాటు చేయబడిన ప్రామాణీకరణ కమిటీ సమావేశంపై స్టేను ఎత్తివేసింది. దాంతో నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ మైన్ వర్కర్స్(ఐఎన్టియూసి) కూడా మిగిలిన జాతీయ సంఘాలతో పాటు ఈ సమావేశంలో పాల్గొంటుంది.నివేదికల ప్రకారం, కోల్ ఇండియా యాజమాన్యం కలకత్తా హైకోర్టులో విచారణ కోసం ప్రత్యేక ప్రస్తావన దాఖలు చేసింది. బోనస్ సమావేశంపై నిషేధం కార్మికుల కోరికలకు అంతరాయం కలిగిస్తుందని యాజమాన్యం కోర్టులో వాదించింది. అందువల్ల, బోనస్ గురించి చర్చించడానికి వీలుగా సమావేశాన్ని నిర్వహించడానికి అనుమతిని ఇవ్వాలని క అభ్యర్థించిన మేరకు నేడు నేడు కలకత్తాలో పెర్ఫార్మన్స్ లింక్ రివార్డ్( పిఎల్ఆర్ ) బోనస్ పై చర్చ జరుగనున్నది .గత ఏడాది అనగా 2024 లో 93 వేల 500 లను ఇచ్చారు. అంతకుముందు ఏడాది (2023 లో ) కంటే 8 వేల 750 పెంచి ఇచ్చారు . ఇక నేడు జాతీయ సంఘాలతో జరిగే కోల్ ఇండియా సమావేశం లో పెరుగుదల 1 లక్ష వరకు పెంచేలా పట్టుబదతామని జాతీయ సంఘాల నాయకులు ఇప్పటికే ధీమా వ్యక్తం చేశారు .మరి ఎంత మేరకు పెర్ఫార్మన్స్ లింక్ రివార్డ్( పిఎల్ఆర్ ) బోనస్ పెంచుతారో చూడాలి మరి .

## పిల్లలను శిశు గృహం లో చేర్పించిన చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రవణ్, కోఆర్డి నేటర్ ప్రవీణ్, సూపర్వైజర్ ఝాన్సీ రాణి

సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి న్యూస్: ప్రతినిధి కబీర్ అహ్మద్:బి

కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియో జకవర్గంలోని పెంచికల్ పెట్ మండలం ఎల్లూర్ గ్రామానికి చెందిన గోలేటి వెంకటి – పెంటు బాయ్ మానసిక అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారు. వారికి ముగ్గురు సంతానం. ఆ పిల్లల పాలన చూసుకు నేవారు లేకపోవడంతో స్థానికులు బాలల సంరక్షణ అధికారులకుసమాచారం అందించడంతో బుధవారం రోజు పిల్లలను శిశు గృహం లో చేర్పించినట్లు చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రవణ్ సిహెచ్ఎన్ కోఆర్డినేటర్ ప్రవీణ్, సూపర్వైజర్ ఝాన్సీ రాణి మాట్లాడు తూ!అక్కడ మీ పిల్లలు క్షేమంగా ఉంటారని అన్నా రు. మీ పిల్లలకు అక్కడ అన్ని సౌకర్యాలతో పాటు రక్షణ ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శుభాకాంక్షలు తెలిపిన జిఎం రాధాకృష్ణ..

మందమర్రి, సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి):

మందమర్రి ఏరియా కార్మికులు బత్తుల వెంకటస్వామి, బెల్లం అరుణ్ లకు జిఎం రాధాకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం భూపాలపల్లిలో జరిగిన బాడీ బిల్డింగ్ పోటీలో బత్తుల వెంకటస్వామి, బెల్లం అరుణ్ గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా జిఎం రాధాకృష్ణ మాట్లాడుతు సింగరేణిలో నిర్వహించిన పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన అరుణ్, వెంకటస్వామి కోల్ ఇండియాకు ఎంపిక అయ్యారని వారికి శుభాకాంక్షలు తెలుపుతున్నాం అని అన్నారు. కోల్ ఇండియాలో గెలుపొంది సింగరేణికి మంచి పేరు తేవాలని కోరారు. ఎస్.ఓ.టు జిఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, శివ కృష్ణ, శాఖ శ్రీనులు విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాగజ్ నగర్ లోని పార్క్ లైన్ సర్సిలాక్ కోటర్ లో తలుపులు పగులగొట్టి ఇంట్లో చోరీ

**ఘటన స్థలానికి చేరు కున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం ఎస్సై సాగర్**

సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి న్యూస్: ప్రతినిధి కబీర్ అహ్మద్:బి



కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియో జకవర్గంలోని కాగజ్నగర్ మండలం పార్క్ లైన్ సర్ సిల్క్ క్వార్టర్ నెంబర్ 87/22 నివాసముంటున్న పాల్వాయి శ్రవణ్ రెండు రోజుల క్రితం ఇంటికి తాళం వేసి ఊరెళ్ళారు, ఇంటి తలుపులు తెరిచి ఉండడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు, ఇంటి యజమానిని తెలి పిన వివరాల ప్రకారం 6,000/వేల రూపాయల నగదు ఒక గ్రామ్ చెవి పుడుకలు, రెండు సెల్ ఫోన్ లతోపాటు గల్ల పెట్టలో ఉన్న 12000/వేల రూపాయలు దొంగతనం జరిగినట్లు తెలిపారు. ఘటన స్థలానికి పోలీస్ సిబ్బందితో చేరుకున్న ఎస్ఐ సాగర్ చోరీ జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## పనులను పరీక్షించిన జిఎం రాధాకృష్ణ..




మందమర్రి, సెప్టెంబర్ 24( ప్రజాజ్యోతి):

మందమర్రి సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాల పనులను బుధవారం ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా రాధాక్రిష్ణ మాట్లాడుతు సింగరేణి పాఠశాల గ్రౌండ్లో నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ, మరియు దసరా ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేడుకలలో పాల్గొనే ఉద్యోగులు, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, సివిల్ ఎస్.ఈ శ్రీధర్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రవి, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు కౌటాల ఉన్నత పాఠశాల విద్యార్థులు

**ఎంపికైనట్లు పిడి హరి కృష్ణ తెలిపారు**




సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి న్యూస్: ప్రతినిధి కబీర్ అహ్మద్:

కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియో జకవర్గంలోని కౌటాల మండలం ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికై నట్లు పిడి హరికృష్ణ తెలిపారు.వారు తెలిపిన వివరాల ప్రకారం మంగళ వారం జైనూర్ లో నిర్వ హించిన సబ్ జూనియర్ కబడ్డీ జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో కౌటాల విద్యార్థు లు కార్తీక్, మనస్వి, కీర్తన, దివ్య, సరిత,కావేరి,ప్రతిభ కనబరిచి ఈ నెల 25 నుం డి 28 వరకు నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండలం లో నిర్వహించే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో కొముురం భీమ్ జిల్లా జట్టు కు ప్రాతినిధ్యం వహించను న్నారు.రాష్ట్రస్థాయికి ఎం పికైన విద్యార్థులను పాఠ శాల ప్రధానోపాధ్యాయులు నారాయణ సింగ్, ఉపా ధ్యాయులు,కుటుంబ సభ్యులుఅభినందించారు.

## ఇందారం ఉపాధ్యాయుడికి సన్మానం




జైపూర్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో నిర్వహించిన మన బతుకమ్మ అనే అంశంపై కవితా గానం చేసిన మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని ఇందారం గ్రామలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, కవి గోపగాని రవీందర్ సత్కారాన్ని అందుకున్నారు. తెలంగాణ బతుకమ్మ మీద ' బతుకు పూల జాతర' అంటూ రాసిన ఆయన కవిత అందరినీ ఆకట్టుకున్నది. తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి బాలా చారి, బీసీ కమిషన్ తొలి చైర్మన్ బి ఎస్ రాములు ఆయనను ఘనంగా సత్కరించారు. గతంలో రవీందర్ రాసిన పలు పుస్తకాలకు పురస్కారాలు అవార్డులను అందుకున్నారు.

## మళ్లీ గోదావరి నది వరదలుకు నీట మునిగిన మిర్చి పంట



జైపూర్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)

జైపూర్ మండలం వేలాల గ్రామంలో గోదావరి నది కి మళ్లీ వరద ఉధృతి పెరిగి మిర్చి పంటను వరద నీటితో ముంచేసింది, ఇంతకుముందు గోదావరి వచ్చి పత్తి పంట మునిగి నష్టపోయారు అనుకుంటే మళ్లీ వర్షాలు మొదలై భారీగా వరద నీరు చేరడంతో పంట మొత్తం మునిగింది, రైతులు ఎలా బ్రతుకుడు ఏం చేయాలి దిక్కుతోచని ఆలోచనలతో కన్నీరు పెడుతున్నారు, తెచ్చిన అప్పులు ఎలా పెట్టాలో తెలియక సతమతం అవుతున్నారు దీనిని ప్రభుత్వం గుర్తించి నష్ట పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు,

## అంగన్వాడీ లో పోషణ మాసం కార్యక్రమం



జైపూర్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)

జైపూర్ మండలం టేకుమట్ల లో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ఐ సి డి స్ సూపర్వైజర్ కవిత హాజరై గర్భిణీ బాలింతలు,పిల్లలు, కిషోర బాలికలతో పాటుగా ప్రతీ ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలి అని సూచించారు.తాజా పండ్లు,కూరగాయలు,పాలు తీసుకోవాలి అని,రక్త హీనత బారిన పడకుండా చూసుకోవాలి అని సూచించారు.పిల్లలకు 6 నెలల వయసు వచ్చేవరకు కేవలం తల్లి పాలు మాత్రమే ఇవ్వాలన్నారు.పిల్లలకు బయట జంక్ ఫుడ్ ఇవ్వకూడదు. అని దాని వల్ల అనారోగ్య బారిన పడుతారు,ఒబెసిటీ వచ్చే అవకాశం ఉంటుందని వివరించారు,పిల్లలు వయసుకు తగిన ఎదగుదల ఉండేలా చూసుకోవాలి అని సూచించారు,ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రావణి ,అంగన్వాడి టీచర్స్ వరలక్ష్మీ,సునీత,శ్రీవాణి, ఆయా పిల్లలు,గర్భిణీలు,బాలింతలు, తల్లి తండ్రులు పాల్గొన్నారు,

## ఆరోగ్య కేంద్రం లో స్వస్తి నారి శశక్త పరివార అభియాన్ క్యాంపు

జైపూర్: సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)




జైపూర్ మండలం లోని కుందారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో స్వస్తి నారి శశక్త పరివార అభియాన్ ( ఎస్ ఎన్ ఎస్ పి ఏ) ప్రోగ్రామ్ లో భాగంగా జిల్లా గవర్నమెంట్ ఆస్పత్రి నుండి స్పెషలిస్ట్ డాక్టర్ క్యాంప్ నిర్వహించారు,అందులో భాగంగా కుందారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జనరల్ డాక్టర్,చర్మ సంబంధిత డాక్టర్, పిల్లల డాక్టర్, గైనకాలజిస్ట్ డాక్టర్, అలాగే మానసిక ఆరోగ్య నిపుణులు స్పెషల్ క్యాంప్ నిర్వహించారు, క్యాంప్ ఇంచార్జి గా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు శ్రావ్య, వందన,రవి అలాగే ఇతర వైద్యులు, స్టాప్ నర్సు నాగమణి, సుభద్ర, పి హెచ ఎన్ జయమని, హెచ్ వి జ్యోతి, కుందారం ఏ ఎన్ ఎం సంధ్య, శెట్పల్లి ఏఎన్ఎం పద్మ, వేలాల ఏఎన్ఎం రాణీ రమా ప్రియ, లు చెట్పల్లి, నర్సింగాపూర్, బెజ్జాల, కుందారం, కిష్టాపూర్, వేలాల, పౌనూర్, శివారం, ఆశా కార్యకర్తలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# గూడు సినిమా స్టైల్ లో దుండగులతో చెదర గొట్టిన ఎవరి సురేందర్...!







**ఇల్లుని ధ్వంసం చేసి దర్జాగా... మీడియా వ్యక్తులను సైతం బెదురించే...సురేందర్ బ్యాగ్రౌండ్ ఏంటి నాపై వార్తలు రాస్తారా కేసు వేస్తా కబర్దార్ కొడల్లా రా?**

**అంటూ..బాధిత వ్యక్తుల సమస్యను వెలుగులోకి తెచ్చిన మీడియా వ్యక్తులకు మధ్యవర్తుల తో బేరసారాలు... వార్త రాస్తే నా బ్యాగ్రౌండ్ చూపిస్తా..**

**నేనేరా సురేందర్ రాసుకోండి రా**

ఆసిఫాబాద్: సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి)

ఉన్నగూడు..చెదరగొట్టారు మా బతుకు మీద మన్నుగొట్టి రాజ్యం ఎళుతున్నారు.దేవుని మందిరమే...వీరికి గూడు!బరువెక్కుతున్నా ఆ బాధిత కుటుంబానికి న్యాయం జరిగేనా? ఇంటిని కూల్చేశారు.. న్యాయం చేయాలని బాధిత కుటుంబం కన్నీళ్లు న్యాయం కావాలి: బాధిత కుటుంబం ప్రజాజ్యోతి పత్రికతో కన్నీళ్లతో మాటలు బాధిత సమస్యలు విన్న స్థానికులు,గ్రామస్తులు సైతం కన్నీళ్లే.. వాంకిడి మండలంలోని అర్లి గ్రామంలో భూ తగాదాలు మండలంలో తీవ్రస్థాయిలో డబ్బు పలుబడి అహంకారంతో పెట్రేగి పోతున్నారు.అడ్డుఅదుపు లేకుండా ఇష్టానుసారంగా ఒకరి పై ఒకరు మాటలు అనుకోవడమే కాకుండా కొట్టుకోవడం సైతం చేసి ఆపై ఉంటున్న ఇండ్లని,తినే ఆహార వస్తువులను,పూజించే దేవతల మూర్తులను కనికరించకుండా ధ్వంసం చేసిన సంఘటన పలువురిని కలచివేస్తుంది.ఇది సహించలేకా బాధితులు అన్యాయాన్ని తట్టుకోలేక కొందరి మీడియా వ్యక్తులను సంప్రదింపులు చేసి గోడును వెళ్లబోసుకున్నారు. సమస్యను తెలుసుకున్న మీడియా వ్యక్తులు బాధితులు తెలిపిన కన్నీటి మాటలతో చెప్పిన వారియొక్క సమస్యను రాసునందుకు వారికి అపోజిట్ గా వ్యవహారాలు రాజ్యం ఏలుతున్న సురేందర్ అనే వ్యక్తి సదరు బాధిత కుటుంబం సమస్యను రాసునందుకు మీడియా వ్యక్తులను సైతం బెదిరింపులకు మధ్యవర్తిత్వం వహిస్తున్న వారిని అడ్డం పెట్టుకుని బెదిరింపులు పాల్పడుతున్నారని బాధిత కుటుంబం కన్నీటి పర్యంతం అవుతుంది. అతని వలన తమ కుటుంబానికి ప్రాణహాని ఉందని గుండెలు బాదుకుంటుంది.బాధిత కుటుంబం అయితే అస్సలు ఎవరి సురేందర్ దర్జాగా నివాసం ఉంటున్న ఇల్లుని ధ్వంసం చేశారని బాధిత కుటుంబం కరకండిగా చెప్తుంటే... తనకే న్యాయం చేయాలని సదరు వార్తలు రాసిన మీడియాను సైతం భయపెట్టే స్థాయిలో ఉన్నారంటే... ఆయన బ్యాగ్రౌండ్ కి ఒకసారి ఫోకస్ పెట్టాల్సిందే నని బాధిత కుటుంబం మీడియా తో కాళ్ళఏళ్ల బడుతున్నారు. న్యాయం చేయాలని ఆ కుటుంబం బాధిత మహిళ కన్నీళ్లు పెట్టుకున్న దృశ్యం స్థానికుల హృదయాలను కలచి వేశాయి.సంఘటన జరిగిన ఇన్ని రోజులవుతున్నా తమకు తగిన న్యాయం కావడం లేదని కన్నీటితో తమ బాధను వెళ్లగక్కారు.ప్రజాజ్యోతి పత్రికతో గుండెల్లోని బాధను అన్యాయాన్ని బయట పెట్టారు.వాంకిడి మండలంలోని ఆర్లి గ్రామనికి చెందిన పద్మ ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడారు.. తను నివాసం ఉంటున్న ఇల్లుకి అన్ని తగిన పత్రాలు ఉన్నాయని తెలిపింది. ఇల్లుని, ఈనెల ఏడున గ్రామానికి చెందిన వ్యక్తులు కక్షసాధింపుగా భూ తగాదాలతో రౌడీ దుండగులు ధ్వంసం చేశారని వాపోయారు.అలాగే పెట్టెలో ఉన్న మూడు తులాల బంగారం,ఐదు లక్షల నగదును దోచుకెళ్లారని ఆవేదన వ్యక్తం చేసింది.దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసిన ఇంతవరకు న్యాయం లేదని ఆరోపించారు. ప్రస్తుతం ఉండటానికి ఇల్లు లేక గ్రామంలోని దేవుని మందిరంలో తలదాచుకుంటున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. వాంకిడి పోలీసులకు ఫిర్యాదు చేసిన సరైన న్యాయం జరగలేదని ఆరోపించారు. న్యాయం చేయాలని గుండె లవుసెలా అధికారులను వేడుకుంటున్నారు...ఇంట్లో ఉన్న అన్ని చెల్లాచెదురుగా ధ్వంసం చేశారు. పెట్టెలో ఉన్న మూడు తులాల బంగారం, ఐదు లక్షల నగదు రూపాయలు తీసుకుని దుండగులు దోచుకెళ్లారు. సామగ్రిని పూజ గది లోని దేవత మూర్తులను సైతం వదలకుండా ధ్వంసం చేశారు. గ్యాసు సిలిండర్ ను ఎత్తు కెళ్లారు. ఈ దౌర్జన్యం చూసిన గ్రామస్తులు నా కుమారుడికి తెల్పగా పరుగున ఇంటికి వచ్చి చూస్తే మా ఇల్లు మొత్తం సర్వనాశనం కుప్పకూలి ధ్వంసం అయి ఉండి ఏడుచు కుంటూ గ్రామ పెద్దలు మరియు గ్రామ తాజమాజి సర్పంచ్ తో కలసి వాంకిడి పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేశగా నామమాత్రంగా కేసు పెట్టి చూసి చూడనట్టుగా పోలీసులు ఉన్నారని ఆరోపిస్తూ కలెక్టరేట్ లో ఫిర్యాదు చేశామని తెలిపారు. మాకు ఇప్పుడు ఉండటానికి ఇల్లు లేదు సరుకులు ధ్వంసం చేయడంతో తినడానికి కనీసం తిండి లేదు ఉండేందుకు ఇల్లు లెక గ్రామంలోని ఆంజనేయ స్వామి మందిరంలో తలదాచుకుంటున్నామని ఆవేదన ఫిర్యాదులో అధికారులకు పేర్కొన్నామన్నారు. మల్లి వారు, రౌడీ లు ఎప్పుడు దాడి చేస్తారో అంటూ బిక్కుబిక్కుమంటూ బతుకు తున్నామని తెలిపారు.మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఎవరి సురేందర్ అనే ప్రత్యేక కథనాలతో బయటకు రావాల్సి ఉంది.

# పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**పెద్దపల్లి శాసనసభ్యులు**

**చింతకుంట విజయరమణ రావు**




**పెద్దపల్లి** : మండలంలోని అందుగులపల్లి, దేవునిపల్లి గ్రామాల్లో బుధవారం రూ. 28 లక్షల రూపాయల నిధులతో పలు డ్రైనేజిలు, సిసి రోడ్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను స్థానిక నాయకులతో కలిసి శాసనసభ్యులు చింత కుంట విజయరమణా రావు అందజేసి, వాటి నిర్మాణాలకు ముగ్గులు పోసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పెద్దపల్లి మండలంలోని అందుగులపల్లి రాజీవ్ రహదారి నుండి దేవునిపల్లి గ్రామాలను అనుసంధానం చేస్తూ రూ. 5 కోట్లు మంజూరు చేసి బి.టి రోడ్డు నిర్మించడం జరుగుతుం దని అన్నారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి ఎమ్మెల్యే విజయరమణ రావు అందజేస్తున్నట్టు చెప్పారు. సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నా రు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నా రు. తాను కూడా 24 గంటల్లో 18 గంటలు ప్రజల కోసం నిర్విరామంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. రాబో యే స్థానిక సంస్థల ఎన్నికల్లో ను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్ను కుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందు కు తీసుకువెళ్లే వీలుంటుంద న్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,అరె సంతోష్, సంధవేణి రాజేందర్, చింతపం డు సంపత్, బొక్కలా సంతోష్, అర్కూటీ సంతోష్,దొడ్డటి రాజయ్య, గౌస్, సాగర్, లక్ష్మన్, అశోక్, కార్యకర్తలు, అభిమానులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు, పలు గ్రామాల ప్రజలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీని తగ్గింపుపై అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు

**హైదరాబాద్** : బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు అధ్యక్షతన నూతనంగా నియమించబడిన రాష్ట్ర పదాధికారులతో బుదవారం సమావేశం జరిగింది.కొత్తగా నియామకమైన ఆఫీస్ బేరర్స్‌తో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు తొలిసారిగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై కీలక సూచనలు చేశారు.ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ , జాతీయ కార్యవర్గ సభ్యుడు గరికపాటి మోహన్ రావు , రాష్ట్ర పదాధికారులు పాల్గొన్నారు.అనంతరం పార్టీ ప్రధాన కార్యదర్శి డా. గౌతం రావు మీడియాతో మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే సేవా కార్యక్రమాలపై సమీక్ష మరియు ప్రణాళిక రూపొందించడం జరిగింది.నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా పేదలు, మధ్యతరగతి ప్రజలు, రైతులు, విద్యార్థులు, ఎంఎస్ఎంఈఎస్ ఇలా అనేక వర్గాలకు లబ్ధి కలిగేలా జీఎస్టీని తగ్గిస్తూ చరిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నట్లున్ తెలిపారు. తగ్గించిన జీఎస్టీ కూడా అమలులోకి రావడం జరిగింది. దీనిపై అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా, అసెంబ్లీ స్థాయిల్లో వినియోగదారులను కలిసి వివిధ కార్యక్రమాలను నిర్వహించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. అదేవిధంగా స్వదేశీ ఉద్యమంలో భాగంగా అన్ని జిల్లాల్లో, అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టాలని కూడా తీర్మానించారు.ముఖ్యంగా సెప్టెంబరు 30వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ గారి జీవన ప్రయాణంపై ప్రత్యేకంగా 'మేరా దేశ్ పహలే' కల్చరల్ కార్యక్రమం హైటెక్ సిటీలో నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నారు.ఈ నెల 30వ తేదీన సాయంత్రం 6 గంటలకు హైదరాబాద్ హైటెక్ సిటీలో "మేరా దేశ్ పహలే" కల్చరల్ కార్యక్రమం జరుగనుంది.

## మంచిర్యాలలో ఘనంగా మహా బతుకమ్మ వేడుక



మంచిర్యాల, 24, సెప్టెంబర్ ( ప్రజా జ్యోతి):

మంచిర్యాల పట్టణ హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలల ఉన్నత పాఠశాల లో బుధవారం రాత్రి మహా బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. నేటి మహా బతుకమ్మ వేడుకలు ఘనంగా జరగడానికి హిందూ ఉత్సవ సమితి కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది. పట్టణంలోని ప్రాంతాల నుంచి మహిళలు అధిక సంఖ్యలో ఈ బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. కొన్ని ప్రాంతాల నుంచి బతుకమ్మల పట్టుకొని డ్రెస్ కోడ్ తో వచ్చారు. బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటం ఆడుతూ అందర్నీ అలరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జడ్జి లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. సాయంత్రం ఐదు గంటల నుంచే మంచిర్యాలలో జోరుగా వర్షం ప్రారంభమైంది. అయినా కూడా వర్షం లోనే మహిళలు, బాలికలు ఉత్సాహంగా బతుకమ్మ వేడుకలో పాల్గొన్నారు. ఒక గంటపాటు తెరిపి ఇచ్చిన వర్షము తిరిగి ప్రారంభమై దంచి కొడుతున్న కూడా మహా బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి కమిటీ అధ్యక్షులు రాజ్ కిరణ్, ప్రధాన కార్యదర్శి, రవీందర్ కోశాధికారి, ముత్యాల కృష్ణ, నగర కార్యవహ పర్వతాల నర్సయ్య , ఉపాధ్యక్షులు, బోయిని హరి కృష్ణ, డబ్బేటా తిరుపతి,రామగిరి శ్రీనివాస్,నాగారపు సంతోష్, కండె బద్రి నారాయణ,ప్రతాప్,వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎంపీ



రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి):

రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన కట్ల లక్ష్మీ, పుల్లూరి బీమక్కలు ఇటీవల మృతి చెందగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ బుధవారం ఇంటికి వెళ్లి వారి కుటుంబాలను పరామర్శించారు. మరణించిన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ వారి దుఃఖసమయంలో కాంగ్రెస్ పార్టీ, తన అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని భరోసా ఇచ్చారు. కష్టకాలంలో తాము ప్రజలకు అండగా ఉండటం తమ బాధ్యత అని ఎంపీ పేర్కొన్నారు.అనంతరం పట్టణ ప్రజలతో వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రతి కుటుంబం సురక్షితంగా, ధైర్యంగా ఉండేందుకు మనమంతా ఒకరికి ఒకరం తోడుగా ఉండాలని అన్నారు.

## బోగస్ కిక్ బాక్సింగ్ సంఘాలతో జాగ్రత్త

**కిక్ బాక్సింగ్ క్రీడాకారులు అప్రమత్తంగా ఉండాలి**

**తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ విజ్ఞప్తి**

**హైదరాబాద్** : కిక్ బాక్సింగ్ పేరిటనకిలీ సంఘాలు ఇచ్చే బోగస్ సర్టిఫికెట్లు తో క్రీడాకారులకు నష్టం కలిగించవద్దని తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది.ఈరోజు తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీరామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఎం మహిపాల్ కోశాధికారి పి శ్రీనివాస్ లు మాట్లాడుతూ, తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, మరియు తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ గుర్తింపు ఇచ్చిన ఏకైక సంఘం అని, జాతీయ కిక్ బాక్సింగ్ సంస్థ వాకో ఇండియా కిక్ బాక్సింగ్ ఫెడరేషన్ ను యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం గుర్తించిందని తెలిపారుతెలంగాణ రాష్ట్రంలో అన్ని అధికారిక గుర్తింపులు ఉన్న ఏకైక సంస్థ తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ 2017లో స్థాపించబడి అప్పటినుండి దాని పరిధిని దినదినం విస్తరిస్తూ దాదాపు 25 జిల్లాల్లో పటిష్టమైన సభ్యత్వం నాయకత్వం ఉందని వారు తెలిపారు.ఉండగా కొంతమంది అనధికారికంగా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ పేరిట చెల్లుబాటు కానీ రిజిస్ట్రేషన్ లతో క్రీడాకారులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని దీని నుండి కిక్ బాక్సింగ్ క్రీడాకారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వారు నిర్వహించే పోటీలకు వారు ఇచ్చే సర్టిఫికెట్లకు ఎటువంటి గుర్తింపు లభించదని వారు తెలిపారు. కాబట్టి బోగస్ సంఘాలతో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. కిక్ బాక్సింగ్ క్రీడా పట్ల వారికి అభిమానం ఉంటే తమతో కలిసి పని చేయాలని అంతేకానీ చెల్లుబాటు కానీ సంఘాలు పెట్టి క్రీడాకారుల మోసం చేయడం తగదన్నారు. అధికారికంగా అన్ని గుర్తింపులు ఉన్న తమ సంఘం కు సహకరించాలని క్రీడాకారులకు వారి తల్లిదండ్రులకు క్రీడా అధికారులకు వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## దుర్గా నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ, దసరా పండుగ భద్రత పరమైన ఏర్పాట్లు చేయాలి

**జగిత్యాల ట్రాఫిక్,పట్టణ పోలీస్ స్టేషన్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ**

**జగిత్యాల** : దుర్గా నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ, దసరా పండుగను ప్రశాంతంగా జరిగే విధంగా భద్రత పరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.జగిత్యాల పట్టణ, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లను జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న రికార్డులు,కేసు డైరీ, రిజిష్టర్ లను పరిశీలించి, రికార్డులన్నీ సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని చెక్ చేసి పోలీస్ స్టేషన్లో సిబ్బంది పనితీరును తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న పెండింగ్ కేసులు అన్ని పూర్తి చెయ్యాలని సూచించారు. బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలి అని నిష్పక్షపాతంగా విచారణ చేసి న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు.పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5 ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు, యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ, వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన